RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 27 బుధవారం 03 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## రైతులకు ఉచిత విద్యుత్
# వైఎస్ఆర్ చెరగని ముద్ర వేశారు

- వ్యవసాయం దండగ కాదు పండగ చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ఆర్ సంకల్పించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు
- హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం హాజరైయ్యారు
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కేవీపీ రామచంద్రరావు, రఘువీరారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు
- ఇవాళ ఉచిత విద్యుత్‌ను ఎవరు ఇచ్చినా వైఎస్ఆర్‌నే గుర్తుకు తెచ్చుకుంటారని, భవిష్యత్‌లోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేశారని రేవంత్ రెడ్డి అన్నారు
- యువ, కొత్త ఎమ్మెల్యేలను ప్రోత్సహించడంలో వైఎస్ఆర్ ఎప్పుడూ ముందుండేవారన్న సీఎం రేవంత్



వ్యవసాయం దండగ కాదు పండగ చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ఆర్ సంకల్పించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం హాజరైయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కేవీపీ రామచంద్రరావు, రఘువీరారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్, డాక్టర్ సి.నాగేశ్వరరావు, సి.పద్మకు వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డును అందించారు. - మిగతా 2 లో

## బీఆర్ఎస్ నుంచి
# కవిత సస్పెన్షన్

- భారత రాష్ట్ర సమితి సంచలన నిర్ణయం
- బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది
- భగ్గుమన్న 'జాగృతి'
- కవిత తీరు పార్టీకి నష్టం కలిగిస్తోందని ప్రకటన
- జూబ్లీహిల్స్ జాగృతి కార్యాలయం వద్ద ఉద్రిక్తత
- హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, సంతోష్ రావుకు వ్యతిరేకంగా ఫ్లకార్డులు
- కవిత ఏ నిర్ణయం తీసుకున్నా వెంటే ఉంటామన్న జాగృతి నేతలు
- శాసనమండలి సభ్యత్వాన్ని వదులుకునే యోచనలో ఆమె ఉన్నట్లు తెలుస్తోంది
- కవిత పనుల వల్ల పార్టీకి నష్టం జరుగుతోందన్న బీఆర్ఎస్



భారత రాష్ట్ర సమితి సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి. రవీందర్‌రావు పేరిట ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో - మిగతా 2 లో

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!

- యూరియా లభ్యతపై రైతులు ఎదుర్కొంటున్న సమస్యల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన
- రాష్ట్రానికి 9 వేల టన్నుల యూరియా సరఫరా అయిందని వెల్లడి
- మరో 5 వేల టన్నులు వస్తోందని వెల్లడి
- వారం రోజుల్లో 27,470 టన్నుల యూరియా వస్తుందన్న అధికారులు




## చనిపోయిన నా తల్లిని
# రాజకీయాల్లోకి లాగారు

- ప్రతిపక్షాలపై మోదీ ఫైర్
- కాంగ్రెస్ నీచమనస్తత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధాని
- తన తల్లిపై చేసిన రాజకీయ విమర్శలపై ప్రధానమంత్రి మోదీ ఆవేదన వ్యక్తం చేశారు
- ప్రతి తల్లినీ కాంగ్రెస్, ఆర్‌జేడీ అవమానించిందని ప్రధాని మోదీ దుయ్యబట్టారు
- బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



తన తల్లిపై చేసిన రాజకీయ విమర్శలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన తన తల్లిని కూడా రాజకీయాల్లోకి లాగారని, తన తల్లికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రతి తల్లినీ కాంగ్రెస్, ఆర్‌జేడీ అవమానించిందని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. ఆర్‌జేడీ పాలనలో మహిళలు ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నీచమనస్తత్వం మరోసారి బయటపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం, బిహార్ స్వయం సహాయక సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడారు.ద"అమ్మే మన ప్రపంచం, ఆత్మగౌరవం. అలాంటి సంప్రదాయం కలిగిన బిహార్‌లో కొన్ని రోజులక్రితం ఘటనను నేను కానీ బిహార్ ప్రజలు కానీ దేశ ప్రజలు కానీ ఊహించలేదు. బిహార్‌లోని - మిగతా 2 లో

# 1400 దాటిన భూకంప మృతుల సంఖ్య

- అఫ్గాన్‌కు భారత్ సాయం
- అఫ్గానిస్థాన్‌లో 1400కు చేరిన భూకంపం మృతుల సంఖ్య
- మరో 3,000 మందికిపైగా గాయపడ్డారు
- అత్యవసర మానవతా సాయాన్ని అందిస్తోన్న భారత్
- వేల సంఖ్యలో ప్రజలు ఇంకా శిథిలాల కింద చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు
- అఫ్గానిస్థాన్‌కు అన్ని రకాలుగా సాయం చేస్తామని భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు
- కాబుల్‌కు భారత్ 1000 కుటుంబాలకు సరిపడ టెంట్లను,15 టన్నుల ఆహార సామగ్రిని అఫ్గానిస్థాన్‌కు భారత్ పంపించిందని తెలిపారు



అఫ్గానిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం కారణంగా మరణించిన వారి సంఖ్య 1400 దాటింది. మరో 3,000 మందికిపైగా గాయపడ్డారు. 6.0 తీవ్రతతో సంభవించిన భూకంప తాకిడికి గ్రామాలకు - మిగతా 2 లో

## దేశంలోనే తొలిసారిగా
# పాఠశాలలో స్మార్ట్ కిచెన్

- 'సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్'ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్,విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు
- మొత్తం ఐదు స్మార్ట్ కిచెన్‌లను మంత్రి లోకేశ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు
- రూ.2 కోట్ల వ్యయంతో 136 పాఠశాలలకు నాణ్యమైన భోజనం
- 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఈ ఐదు వంటశాలల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించనున్నారు
- డిసెంబర్ నాటికి జిల్లాలో 33 కిచెన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి
- పనితీరును బట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్న మంత్రి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న లోకేశ్



ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో సరికొత్త శకం మొదలైంది. దేశంలోనే తొలిసారిగా కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గంలోని సీకే దిన్నె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పూర్తి సౌరశక్తితో పనిచేసే 'సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్'ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆధునిక వంటశాల ద్వారా వేలాది మంది విద్యార్థులకు - మిగతా 2 లో

## అమరావతి పనులు వేగవంతం
## రాజధాని ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు



- అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ నోటిఫికేషన్ కు ఆమోదం
- కన్వెన్షన్ సెంటర్లకు భూమి ఇచ్చేందుకు అంగీకారం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం
- గవర్నమెంట్ కాంప్లెక్స్ కు మౌలిక సదుపాయాలపై ఫోకస్
- గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది

రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు - మిగతా 2 లో

## ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన వైఎస్ జగన్




- మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి
- మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో జగన్ దంపతులు, కుటుంబ సభ్యులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు
- ఏపీ వ్యాప్తంగా వైఎస్ఆర్ కు నివాళులర్పిస్తున్న నేతలు, అభిమానులు
- ఇడుపులపాయలో కుటుంబ సభ్యులు, నేతలతో కలిసి నివాళులర్పించిన వైఎస్ జగన్

# సంపాదకీయం

## ఈ సయోధ్య స్థిరమేనా



ప్రధాని నరేంద్రమోదీ చైనా పర్యటనకు షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) వేదిక కావచ్చును కానీ, ఈ సందర్భంగా మనకు కనిపిస్తున్న దృశ్యాలు అంతకుమించిన ప్రాధాన్యం ఉన్నవి. మారిన పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా అతివేగంగా పడిన అడుగులు ఉభయ దేశాలను చేరువచేశాయి. 'మన అధ్యక్షుడు అహానికి పోయి భారత ప్రధాని మీద ఒత్తిడిపెంచుతున్నాడు కానీ, మూడు దేశాలను కలిపి ముడివేస్తున్నానని తెలుసుకోవడం లేదంటూ' అమెరికా పత్రిక ఒకటి గతంలో చేసిన వ్యాఖ్యానానికి తియాంజిన్‌లో మోదీ-, పుతిన్, జిన్‌పింగ్ ఆత్మీయతలు, చిరునవ్వులు, ముచ్చట్లు అద్దంపడుతున్నాయి. పహల్గాం ఘాతుకానికి పాకిస్థాన్ మీద ప్రతీకారం తీర్చుకుంటున్నప్పుడు, ఆయుధ సాయంతో పాటు అత్యంత కీలకమైన ఇంటలిజెన్స్ సమాచారాన్ని కూడా అందించిన చేతులు ఇవేనని జిన్‌పింగ్‌తో కరచాలనం చేస్తున్నప్పుడు మోదీకి గుర్తొచ్చే ఉంటుంది. ఆ చేదు అనుభవాన్ని మనసులోనే వెనక్కునెట్టి, మంచి భవిష్యత్తుకోసం భారత్ చైనాలు కలిసి అడుగులు వేయాలని మోదీ కాంక్షించారు. చైనా అధ్యక్షుడు అయితే ఏకంగా డ్రాగన్, ఏనుగు కలిసి డాన్స్ చేయాలంటున్నారు. నాలుగేళ్ళపాటు రెండుదేశాలు సరిహద్దుల్లో ముష్టిఘాతాలకు దిగిన గతానికి స్వస్తిచెప్పాలన్న ఇరువురి సంకల్పం మెచ్చుకోదగింది. ఇకపై అంతా శుభమే అన్నట్టుగా ఈ సంభాషణలూ ఉన్నప్పటికీ, ట్రంప్ సుంకాలు, వీరంగాలు పునాదిగా ఈ సయోధ్య సాధ్యపడిన వాస్తవం కాదనలేనిది. మూడోదేశంతో ముడివడని రీతిలో ఈ బంధం కలకాలం నిలవాలన్న ఆశ, ఆకాంక్ష నెరవేరుతుందో లేదో చూడాలి. ఉమ్మడి శత్రువు కమ్ముకొచ్చినప్పుడు, కోటలు కూలదోస్తున్నప్పుడు ఇలా చేయిచేయి కలపాల్సివస్తుంది. కడదాకా నిలుస్తాడని అనుకున్న ట్రంప్ శత్రువును మించి కత్తులు దూస్తున్నందున రక్షణకవచాలు అవసరపడ్డాయి. అయినా, కాలం ఒకేలా ఉండదనీ, మిత్రులు, శత్రువులు శాశ్వతం కాదన్న స్పృహతోనే మోదీ ప్రయాణం నిర్ణయమైందని విశ్లేషకులు అంటారు. చైనాకు శత్రువు, అమెరికాకు దీర్ఘకాలిక మిత్రదేశమైన జపాన్‌లో మొదట కాలూని, భారీ ఒప్పందాలు కుదర్చుకొని, సాంకేతికతల బదలాయింపు గురించి మాట్లాడుకొని, అక్కడనుంచి ఎస్సీవో సదస్సుకు ప్రయాణం కట్టడం వెనుక చైనాకు, అమెరికాకు అవసరమైన సందేశాలున్నాయని అంటారు. మనంత కాకున్నా, జపాన్ కూడా ప్రస్తుతానికి ట్రంప్ బాధితదేశమే కనుక, ఆ లెక్కకూడా సరిపోతుంది. ఆలింగనాలవరకూ వెళ్ళిన మోదీ ట్రంప్ బంధం ఇప్పుడు అలకలూ, ఆగ్రహాల దశలో ఉంది. చైనాతో కరచాలనాలే తప్ప, ఆలింగనాలు ఉండవని మోదీకి తెలుసు. భారత్‌ను చైనాకు పోటీగా నిలబెట్టి, బలోపేతం చేసే దశాబ్దాలనాటి విధానాన్ని ఈ సుంకాల సమరంలో పడి ట్రంప్ విస్మరించాడు. ట్రంప్‌ను నమ్ముకొని చైనాతో ఘర్షణలు పెంచుకున్న మనకు ఇప్పుడు మళ్ళీ చైనాతో చేయికలపాల్సిన పరిస్థితి తీసుకువచ్చాడు. దశాబ్దాలపాటు ఒక్క బుల్లెట్ కూడా పేలని సరిహద్దు ఇప్పుడు ఘర్షణలు, చొరబాట్లు, దురాక్రమణలతో సతమతమవుతోంది. ఏదో అవసరార్థం సయోధ్య కుదిరినా, ఆ శాంతి ఎక్కువకాలం నిలిచే అవకాశం లేదు. పరస్పర నమ్మకం, గౌరవం వంటివి మాటలకే తప్ప, ఇరుదేశాల మధ్య ఆచరణలో అంతరించిపోయాయి. ఇప్పుడు మళ్ళీ పడుతున్న ఈ కొత్త అడుగుతో ఇరుదేశాల మధ్య అతుకు ఎంతబలంగా ఏర్పడుతుందో చూడాలి. గత ఏడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సు భారత్, చైనా తమ ఘర్షణాత్మకవైఖరిని సడలించుకొనేందుకు వీలు కల్పించింది. పలువిడతల చర్చల అనంతరం సరిహద్దులు కాస్తంత శాంతించినప్పటికీ, మోహరించివున్న సైన్యాన్ని వెనకకురప్పించే చర్యలు సత్వరమే జరగలేదు. ఉన్నతస్థాయి సంకల్పం అవసరపడిన దశలోనే ట్రంప్ వీరంగాలు భారత్, చైనా సయోధ్యను వేగవంతం చేశాయి. రష్యా చమురు ఇంధనంలాగా పనిచేసింది. ట్రంప్ ఒత్తిళ్ళు, బెదిరింపులకు లొంగకుండా స్థిరంగా నిలబడిన మనపక్షాన చైనా, రష్యాలు రెండూ నిలిచాయి. అంతకుముందు కొన్ని ఉత్పత్తులమీద విధించిన ఆంక్షలను కూడా ఎత్తివేసి, మార్కెట్లు తెరిచేందుకు చైనా తయారవుతోంది. వాణిజ్యం గురించి ఇరుదేశాధినేతలూ ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్న ఈ వాతావరణమార్పు ఐదారునెలలక్రితం కూడా ఎవరి ఊహకూ అందనిది. వచ్చే ఏడాది బ్రిక్స్ సదస్సులోగా తుఫానులేవీ సంభవించబోవని ఆశిద్దాం.

## ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన వైఎస్ జగన్

**మొదటిపేజీ తరువాయి** – మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, అభిమానులు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో జగన్ దంపతులు, కుటుంబ సభ్యులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ అర్ధాంగి విజయమ్మ,వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రులు నారాయణస్వామి, అంజాద్ బాషా, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే ఆకెపాటి అమర్ నాథ్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర నాథ్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, రఘురామ్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి, కోరుముట్ల శ్రీనివాసులు తదితరులు ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు.ం

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!




**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో యూరియా లభ్యతపై రైతులు ఎదుర్కొంటున్న సమస్యల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. నిన్నటికి 9 వేల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని, ఈరోజు రాత్రికి మరో 5 వేల టన్నుల యూరియా వస్తోందని ప్రభుత్వం తెలిపింది.రానున్న వారం రోజుల్లో రాష్ట్రానికి 27,470 టన్నుల యూరియా చేరుకుంటుందని అధికారులు వెల్లడించారు. రైతులెవ్వరూ ఇబ్బంది పడకుండా యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, వరదల కారణంగా పంట నష్టంపై 5 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# దేశంలోనే తొలిసారిగా... పాఠశాలలో స్మార్ట్ కిచెన్

**మొదటిపేజీ తరువాయి** –

పరిశుభ్రమైన, రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సీకే దిన్నెతో పాటు కమలాపురం, జమ్మల మడుగు నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, కడపలో ఒకటి... మొత్తం ఐదు స్మార్ట్ కిచెన్‌లను మంత్రి లోకేశ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఈ ఐదు వంటశాలల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన 13 వాహనాల ద్వారా ఆహారాన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ఈ వాహనాలను, వంట కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్వో ప్లాంట్‌ను కూడా మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో, ఆర్వో నీటిని మాత్రమే ఉపయోగిస్తూ ఇక్కడ వంట చేస్తారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచి, శుచితో కూడిన భోజనాన్ని నిర్దేశిత సమయానికి అందిస్తామని సిబ్బంది మంత్రికి వివరించారు.

**రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం: మంత్రి లోకేశ్**

ఈ కార్యక్రమం పనితీరును సమీక్షించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అమలుచేసే ఆలోచన ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "సీకే దిన్నె స్మార్ట్ కిచెన్ ఒక పైలట్ ప్రాజెక్ట్. దీని పనితీరును నిశితంగా పరిశీలిస్తాం. తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, అవసరమైన మార్పులు చేసి మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతాం. ఈ ఏడాది డిసెంబర్ నాటికి కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్‌లను ఏర్పాటు చేసి, 1,24,689 మంది విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. అనంతరం స్మార్ట్ కిచెన్‌ను సందర్శించిన ఆయన, వంటకు ఉపయోగిస్తున్న సరుకుల నాణ్యతను, తయారీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

**విద్యార్థులతో ముఖాముఖి... ఈసారి నాకూ పరీక్షే!**

అనంతరం మంత్రి లోకేశ్ పదో తరగతి క్లాస్ రూంను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. గత ఏడాది కాలంగా విద్యావ్యవస్థలో తెచ్చిన సంస్కరణలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సెమిస్టర్ విధానంలో పాఠ్యపుస్తకాలు ఇవ్వడం వల్ల పుస్తకాల మోత బరువు తగ్గిందని విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు. సన్నబియ్యంతో భోజనం పెట్టడం వల్ల అన్నం చాలా రుచిగా ఉంటోందని క్లాస్ లీడర్ జాస్మిన్ చెప్పింది. ఈ సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్, కొత్త బెంచీలు కావాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని విద్యార్థులు కోరగా, త్వరలోనే వాటిని ఏర్పాటు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. కొత్తగా ఇచ్చిన యూనిఫాంలు, బ్యాగుల నాణ్యత బాగుందని, అయితే బ్యాగుల సైజు కొంచెం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని తాను గీసిన లోకేశ్ ముఖచిత్రాన్ని ఆయనకు బహూకరించింది. విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తవుతుంది. మీరంతా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి. ఈసారి పరీక్ష మీకు మాత్రమే కాదు, నాకు కూడా. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని అన్నారు. తరగతి గదులను పరిశీలిస్తున్న సమయంలో గంగిరెడ్డి గణేశ్ రెడ్డి అనే విద్యార్థి నోట్‌బుక్‌లోని చేతిరాతను చూసి ముగ్ధుడైన లోకేశ్, ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణితో సమావేశమైన మంత్రి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సూచనలు కోరారు. ఉపాధ్యాయులపై పీటీఎం మినహా మరే ఇతర అదనపు భారాన్ని మోపడం లేదని, విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకుని నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అక్కడికక్కడే పాఠశాలలో ఆర్వో తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను మంత్రి లోకేశ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెంట జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఎమ్మెల్యేలు చైతన్య రెడ్డి, మాధవీరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పనులు వేగవంతం రాజధాని ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి** – ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు.

**గవర్నమెంట్ కాంప్లెక్స్ కు మౌలిక సదుపాయాలపై ఫోకస్**

అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్లపాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సం బంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు.

**కన్వెన్షన్ సెంటర్లకు భూములు**

రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హొటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హొటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ... ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

# చనిపోయిన నా తల్లిని రాజకీయాల్లోకి లాగారు

**మొదటిపేజీ తరువాయి** – ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమికి చెందినవారు నా తల్లిని దూషించారు. ఆ దూషణలతో కేవలం నా తల్లిని మాత్రమే కాదు దేశంలోని తల్లులు, సోదరీమణులు, కుమార్తెలను అవమానించారు. ఆ మాటలు విని మీ అందరికీ చాలా బాధ కలిగిందని నాకు తెలుసు. నా మనసులో ఎంత బాధ ఉందో, బిహార్ ప్రజలకు కూడా అంతే బాధ ఉంది. అందువల్ల మీ అందరి ముందు నా బాధ చెప్పుకుంటున్నాను. మీ ఆశీర్వాదంతో ఆ బాధ నుంచి బయటపడగలను."

**'వారంతా గోల్డెన్ స్పూన్‌తో పుట్టారు'**

రాజ కుటుంబాల్లో పుట్టిన యువరాజులు పేద తల్లి బాధలు, ఆమె కుమారుడు చేసే పోరాటాలను అర్థం చేసుకోలేరంటూ రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌ను ఉద్దేశిస్తూ మోదీ విమర్శించారు. వారంతా గోల్డెన్ స్పూన్‌తో పుట్టారని, బిహార్‌లో అధికారం తమ కుటుంబాలకే దక్కాలనే స్వార్థంతో ఉన్నారని ఆరోపించారు. కానీ, ప్రజలు ఈ పేద తల్లి కుమారుడిని ఆశీర్వదించి, ప్రధానిని చేశారని గుర్తు చేశారు. దీన్ని నామ్‌దార్లు జీర్ణించుకోలేకపోతున్నారని మోదీ దుయ్యబట్టారు."పేద, గిరిజన కుటుంబం నుంచి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కూడా కాంగ్రెస్? ఆగౌరవపరిచింది. మహిళలపై విద్వేషం చిమ్మే ఈ రాజకీయాలనకు అంతం పలకాలి. అసలు మనం ఎలాంటి బాష మాట్లాడుతున్నాం? అమ్మలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారిని భారత్ ఎప్పుడూ క్షమించదు. ఆర్జేడీ, కాంగ్రెస్? ఈ వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలి. దివంగత మాతృమూర్తి హీరాబెన్ మోదీ తనను, తోబుట్టువులను పెంచేందుకు ఎంతో కష్టపడ్డారని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. 'అమ్మ అనారోగ్యంతో ఉండేది. అయినా మమ్మల్ని పెంచేందుకు పనిచేస్తూనే ఉండేది. మాకు దుస్తులు కొనేందుకు ప్రతి పైసా ఆదా చేసేది. మన దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. దేవతల కంటే తల్లి స్థానం చాలా గొప్పది"

**౼నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

కాగా, ఇటీవల బిహార్‌లో కాంగ్రెస్ నిర్వహించిన ఓ సభలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధానమంత్రి మోదీ, ఆయన తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఆరోపించింది. దీనికి సంబంధించి పార్టీ నేతలు పట్నాలోని కొత్వాలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఓ వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. మరోవైపు ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందిస్తూ దీనిపై రాహుల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# 1400 దాటిన భూకంప మృతుల సంఖ్య

**మొదటిపేజీ తరువాయి** – గ్రామాలే ధ్వంసమయ్యాయి. తాలిబన్ ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. వేల సంఖ్యలో ప్రజలు ఇంకా శిథిలాల కిందే చిక్కుకొని ఉంటారని అనుమానిస్తున్నారు. మరోవైపు భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, అన్ని రకాలుగా సాయం చేస్తామని హామి ఇచ్చారు. అఫ్గానిస్థాన్ భూకంప బాధితులను ఆదుకునేందుకు భారత్ అత్యవసర మానవతా సాయాన్ని పంపించింది.మరోవైపు పర్వత ప్రాంతమైన తూర్పు అఫ్గానిస్థాన్‌లో భూకంపం తాకాయి. మారుమూల గ్రామాల్లో ఇంకా సహాయక చర్యలు ప్రారంభం కాలేదు. చాలా ప్రాంతాల్లో ప్రజలు సాయం కోసం ఎదురుచూస్తున్నారు. శిథిలాల కింద అనేకమంది ఇంకా సజీవంగా ఉన్నారని అనుమానిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న ఆప్తులను రక్షించుకొనేందుకు చేతులతోనే చాలా మంది మట్టిని తవ్వితీస్తున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. సాయం అందడంలో జరుగుతున్న జాప్యం కారణంగా వీరంతా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రంతా పలుమార్లు భూమి కంపిస్తూనే ఉందని తెలిపారు. పాకిస్థాన్‌లోనూ పలు ప్రాంతాల్లో భూమి కంపించింది.

**అఫ్గాన్‌కు అండగా భారత్**

మరోవైపు అఫ్గానిస్థాన్ భూకంపంలో భారీ ప్రాణనష్టం సంభవించడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. భూకంపం ధాటికి నష్టపోయిన అఫ్గాన్‌కు అన్ని రకాల సాయం అందించి ఆదుకుంటామని పేర్కొన్నారు. ఇప్పటికే మానవతా సాయాన్ని భూకంప ప్రభావిత ప్రాంతాలకు పంపించడం ప్రారంభించామని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చెప్పారు. ఈ విషయాన్ని భారత్ విదేశాంగ శాఖ ఫొటోలను షేర్ చేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అందులో బియ్యం, ఇతర ఆహార పదార్థాలు ఉన్నాయి. అంతకుముందు భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, అఫ్గానిస్థాన్ విదేశాంగ మంత్రి మౌలావి అమీర్ ఖాన్ ముత్తాకో మాట్లాడారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాబుల్‌కు భారత్ 1000 కుటుంబాలకు సరిపడ టెంట్లను పంపించిందని పేర్కొన్నారు. 15 టన్నుల ఆహార సామగ్రిని పంపించందని తెలిపారు. మరింత సహాయ సామగ్రిని పంపుతామని హామీ ఇచ్చారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ కష్ట సమయంలో ఆఫ్గానిస్థాన్‌కు భారత్ అండగా ఉంటుందని అన్నారు.

**మృతుల సంఖ్య పెరిగే అవకాశం**

ఆఫ్గానిస్థాన్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్యంలో 27 కిలోమీటర్ల దూరంలో కేవలం 8 కిలోమీటర్ల లోతులోనే భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఈ లోతు తక్కువగా ఉండటంతోనే తీవ్రత అధికంగా ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 11: 37 నిమిషాలకు సంభవించిన భూకంపం కునార్, నంగర్‌హార్ ప్రావిన్స్‌లను కుదిపేసింది. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉండటం వల్ల ఇళ్ల పైకప్పులు కూలి చాలా మంది సజీవ సమాధి అయిపోయారు. చాలా ప్రాంతాల నుంచి ఇంకా సమాచారం అందడం లేదని, పూర్తి వివరాలు లభ్యమైతే మృతులు, క్షతగాత్రుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రతినిధి తెలిపారు. 2023 అక్టోబరులోనూ 6.3 తీవ్రతతో అఫ్గాన్‌లో భూకంపం సంభవించింది. ఆ విపత్తులో దాదాపు 4 వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్



**మొదటిపేజీ తరువాయి** – కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆంఎస్‌కి నష్టం కలిగించేలా ఉన్నాయని, అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని లేఖలో పేర్కొన్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.మండలి సభ్యత్వంపై ప్రకటన : కవిత మీడియా సమావేశం నిర్వహించనున్నారు. శాసనమండలి సభ్యత్వాన్ని వదులుకునే యోచనలో ఆమె ఉన్నట్లు తెలుస్తోంది. మండలి సభ్యత్వంపై కవిత నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదు : ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కవిత పనుల వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని గుర్తించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. కన్నబిడ్డ కంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని, పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని పేర్కొన్నారు.కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటు : పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే కవితపై చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాల మేరకు నిర్ణయమని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కన్నబిడ్డకంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ తెలియజేశారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడి ఆ పార్టీ చెప్పినట్లు కవిత నడుచుకుంటున్నారని, ప్రాంతీయపార్టీల్లో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటని ఆరోపించారు.హరీశ్‌రావు, సంతోష్‌కుమార్?లపై కవిత ఆరోపణలు : కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పందించారు. 18 పార్టీలతో ఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం, దేశంలోని వర్సిటీలు, కాలేజీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చలు నిర్వహించడం, ఆ తర్వాత విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, ఆలోచనలపరుల చేత పోస్టుకార్డులు రాయించడం, ఢిల్లీలో నిరాహారదీక్ష చేపట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వంలో కదిలిక తెచ్చారు.నిజామాబాద్ నుంచి 2014లో అప్పటి టీఆర్ఎస్ ఎంపీగా గెలిచి, పార్లమెంటులో ఎస్టిమేట్స్ కమిటీ, వాణిజ్యంపై స్టాండింగ్ కమిటీ, కన్సల్టేటివ్ కమిటీల్లో సభ్యురాలిగా పని చేశారు.2019 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ పై ఓడిపోయారు.

# రైతులకు ఉచిత విద్యుత్ , వైఎస్ఆర్ చెరగని ముద్ర వేశారు

**మొదటిపేజీ తరువాయి** – కొంతమంది మీకు కేవీపీ రామచంద్రరావును అవుతానని తనతో అంటారని, కానీ ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీపీ ఉంటారని వాళ్లతో తాను చెప్తుంటానని సీఎం రేవంత్? తెలిపారు. జీవితాంతం ఒక మిత్రుడికి తోడుగా ఉండి అన్నీ చేసిపెట్టడం గొప్ప విషయమన్న సీఎం కేవీపీ కావడం అంత తేలికైన విషయం కాదన్నారు. ఎవరూ అలా ట్రై చేయొద్దని, కొంచెం పక్కకు జరిగితే ఆ సీట్లో కూర్చోవడానికే ప్రయత్నించేవాళ్లు ఎక్కువ ఉన్నారని చమత్కరించారు.రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తిని కొనసాగిస్తాం : ఇవాళ ఉచిత విద్యుత్‌ను ఎవరు ఇచ్చినా వైఎస్ఆర్‌నే గుర్తుకు తెచ్చుకుంటారని, భవిష్యత్‌లోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తిని ఈ ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. రూపాయికి కిలో బియ్యం స్థానంలో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నామని, ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు.అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతులకు రుణమాఫీని అమలు చేశామని, రుణమాఫీ కింద 26 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు జమ చేశామని సీఎం రేవంత్? తెలిపారు. రసాయన ఎరువుల కొనుగోలు రూపంలో మన లక్షల కోట్ల సంపద విదేశాలకు వెళ్తోందని, మన సంపద విదేశాలకు వెళ్లొద్దు అంటే రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. సుభాష్ పాలేకర్ స్ఫూర్తిగా తీసుకుని రైతులు సేంద్రీయ ఎరువును అనుసరించాలని అన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత- చేవెళ్ల నిర్మించి రంగారెడ్డి జిల్లాకు నీరు ఇవ్వాలని వైఎస్ఆర్ సంకల్పించారని, గత ప్రభుత్వం ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రంగారెడ్డి జిల్లాలను నిర్వీర్యం చేసిందని ఆక్షేపించారు.తాగు, సాగునీరు ఇచ్చే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ : ఫ్లోరైడ్ వల్ల జీవించలేని పరిస్థితులు ఉన్న నల్గొండ జిల్లాను మార్చాలని వైఎస్ఆర్ భావించారని, తాగు, సాగునీరు ఇచ్చే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు చేపట్టారని సీఎం రేవంత్? రెడ్డి గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పక్కకు పెట్టిందని, పదేళ్లు పనులు ఆగిపోవడంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే తనకు మిగిలి ఉన్న ఏకైక కోరిక అని వైఎస్ఆర్ అనేవారని, యువ, కొత్త ఎమ్మెల్యేలను ప్రోత్సహించడంలో వైఎస్ఆర్ ఎప్పుడూ ముందుండేవారని తెలిపారు. వైఎస్ఆర్ అసంపూర్తిగా వదిలివేసిన స్ఫూర్తిని తాము కొనసాగిస్తామని రేవంత్? రెడ్డి అన్నారు.

# గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డ్స్ పోస్టర్ ఆవిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 2, తెలంగాణసేన :** ఫిల్మ్, టెలివిజన్ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి సత్కరించడానికి ఎఫ్ టీ పి సి -ఇండియా (ఫిల్మ్ టెలివిషన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ప్రతి సంవత్సరం ప్రదానం చేస్తున్న గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డ్స్ 2025 ఈ నెల 19న బేగంపేట కంట్రీ క్లబ్‌లో వైభవంగా జరగబోతున్నాయి. ఈ అవార్డుల వేడుకకు సంబంధించిన పోస్టర్‌ను నేడు హైదరాబాద్ హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "ఇలాంటి అవార్డులు సమాజానికి విశేష కృషి చేసిన వ్యక్తులను ప్రోత్సహించడమే కాకుండా, తదుపరి తరాలకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలుస్తాయి. ఎఫ్ టీ సి పి సి ఇండియా చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయం" అని పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎఫ్ టీ పి సి ఇండియా తెలంగాణ మీడియా చైర్మన్ కిరణ్ బెజాడి, మీడియా డైరెక్టర్ మున్నూరు చందు, బృంద సభ్యులు స్మిత, దీపిక, ఉమా మహేశ్వరి పాల్గొన్నారు. అవార్డుల ప్రదానోత్సవానికి సినీ, టెలివిజన్, మీడియా రంగ ప్రముఖులు, సామాజిక రంగంలో విశిష్టమైన సేవలందిస్తున్న పలువురు పాల్గొననున్నారని నిర్వాహకులు తెలిపారు. ఎఫ్ టీ పి సి ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అవార్డులు, హెల్త్, ఎడ్యుకేషన్, ఎన్విరాన్‌మెంట్, సోషియల్ సర్వీస్, బిజినెస్, మీడియా, ఫిల్మ్ & టెలివిజన్ వంటి విభాగాల్లో ప్రతిభ కనబరుస్తున్న వ్యక్తులకు ప్రదానం చేయనున్నారు అని తెలిపారు.

# మా అమ్మ న్నాన్న ఫౌండేషన్ చైర్మన్ కు మాజీ కేంద్రమంత్రి పరామార్ష



**సెప్టెంబర్ 02 తెలంగాణ ( ప్రతినిధి బాసర )** నిర్మల్ జిల్లా :- లోకేశ్వరం మండలం ధర్మోరా గ్రామం మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు మాతృమూర్తి శ్రీ: శే: గాంగుబాయి అనారోగ్యంతో 4 రోజుల క్రితం చనిపోయిన విషయం తెలుసుకున్న కేంద్ర మాజీ మంత్రి వర్యులు సముద్రాల వేణుగోపాల చారి దర్మోరలో ఆంజనేయులు మాతృ మూర్తి ఫోటోకు నివాళులు అర్పించారు.తరువాత ఆంజనేయులును అడిగి ఎలా జరిగింది ఏమై మరణించిందని అడిగి ధైర్యంగా ఉండాలని కోరడం జరిగింది.వారి వెంట ముధోల్ ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి,PACS చైర్మన్ ( రత్నాకర్ రావు , లోకేశ్వరం మండల మాజీ ఎంపీపీ మామిడి నారాయణ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ లోకేశ్వరం మండల అధ్యక్షులు శ్రీ గడ్డం సుదర్శన్ రెడ్డి , ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి గారు,కాంగ్రెస్ పార్టీ ముదోల్ నియోజక వర్గ యూత్ అద్యక్షులు షేపి , కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల శ్రీనివాస్ , ఆర్మ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ ఈవో ఎల్. రమాదేవి



**వేములవాడ, సెప్టెంబర్ 2 (తెలంగాణ సేన) :** రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ కు కార్యనిర్వహణాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ఎల్. రమాదేవి గారు గౌరవ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని వారి క్యాంప్ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌరవ ఎం.ఎల్.ఏ కి స్వామి వారి కండువా మరియు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహణాధికారి కి ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధి మరియు వివిధ కార్యక్రమాలకు సంబంధించి భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి చర్చించారు. ఈ సందర్భంగా గౌరవ ఆది శ్రీనివాస్ చేపట్టిన ఆలయ విస్తరణ మరియు అభివృద్ధి కార్యక్రమాల పట్ల తన చిత్త శుద్ధి వ్యక్తపరిచారు.

# ఆదర్శ నగర్ కాలనీలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



**తెలంగాణసేన, సిద్దిపేట :** జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఏడవ రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళల ఆధ్వర్యంలో కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు బొగ్గుల సురేష్ మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసుల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేయడం జరుగుతుందని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

# మిత్రుని తల్లి అంత్యక్రియలో పాల్గొన్న ఎన్ సీ సంతోష్



**తెలంగాణసేన , సిద్దిపేట జిల్లా** గజ్వేల్ లో ఆర్యవైశ్య నాయకుడు శివునూరి బిక్షపతి మాతృమూర్తి రామమణి అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,మృతురాలి అంత్యక్రియలో పాల్గొని పాడే మోసిన ఎన్.సి సంతోష్ మాట్లాడుతూ పుట్టిన వారికి మరణం తప్పదని, ఎవరైనా మరణిస్తే విషయం తెలుసుకొని వారి అంత్యక్రియలో పాలు పంచుకోవాలని, విషాదంలో ఉన్న కుటుంబానికి భరోసా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు, అంత్యక్రియల్లో అన్ని దగ్గరుండి సాంప్రదాయ పద్ధతిలో పూర్తి చేయించిన అయిత సత్యనారాయణ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిరాజేశారు, ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ మంచి నిర్ణయం ఆలేటి సంతోష్ రెడ్డి



**తెలంగాణసేన :** ఎమ్మెల్సీ కవితను బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం మంచి పరిణామం అని బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ వింగ్ నాయకుడు ఆలేటి సంతోష రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఎనలేని పోరాటం చేశారని గుర్తు చేశారు. అలాగే మాజీ మంత్రి హరీష్ రావు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత సొంత బిఆర్ఎస్ లో ఉంటూ బిఆర్ఎస్ ఉద్యమ నేతలు మాజీ మంత్రి హరీష్ రావు పై ఆరోపణలు చేయడం దారుణం అన్నారు. లిక్కర్స్ స్కామ్ లో జైలు శిక్ష అనుభవించిన కవిత నేడు మాజీ మంత్రి హరీష్ రావు పై ఎంపీ సంతోష్ రావులపై చేసిన వాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. కవితను సస్పెండ్ చేయడంతో బి ఆర్ ఎస్ కు పట్టిన శని వదిలిందని పేర్కొన్నారు. కెసిఆర్ పార్టీ క్రమశిక్షణలో భాగంగా మంచి నిర్ణయం తీసుకోవడం హర్షించ దగ్గ ఉదయం అని అన్నారు

# పత్తిపై 11 శాతం దిగుమతి సుంకం తగ్గింపు నోటిఫికేషన్ రద్దు చేయాలి: జక్కుల వెంకటయ్య



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** కేంద్రం పత్తి దిగుపతి సుంకాన్ని 11% తగ్గిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్ను వెంటనే ఉపసంహరించుకోవాలని కిసాన్ సంయుక్త మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య డిమాండ్ చేశారు. తగ్గింపుకి వ్యతిరేకంగా రేపు సెప్టెంబర్ 3న రాష్ట్రవ్యాప్తంగామండల కేంద్రాల్లో చేపట్టే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో మాట్లాడుతూ.. ఇప్పటికే మద్దతు ధర కంటే తక్కువ ధరకు దేశ రైతులు అమ్ముతున్నారని, దిగుమతి సుంకం తగ్గిస్తే మరింత ధర తగ్గి పత్తి దేశ రైతుల ఆత్మహత్యలు పెరిగే పరిస్థితి ఉందన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతామని పీఎం చెప్పిన మాట బూటకమన్నారు. వెంటనే నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని గ్రామపంచాయతీలో తీర్మానాలు చేయాలన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న మండల కేంద్రాలలో జరిగే ధర్నాలను జయప్రదం చేయండి. పత్తి రైతుల గ్రామసభలు నిర్వహించి దిగుమతి సుంకం నోటిఫికేషన్ను రద్దు చేయాలని తీర్మానాలు చేయాలి. ఱ సంయుక్త కిసాన్ మోర్చా వనపర్తి జిల్లా కేంద్రంలో సిపిఐ ఆఫీస్ విలేకరుల సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ అమెరికా పత్తిని మన దేశంలో అమ్ముకోవడానికి మన దేశ దిగుమతి సుంకం 11% తగ్గించడం వల్ల దేశ పత్తి రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుంది. అలాగే దిగుమతి సుంకం తగ్గించడం వల్ల చేపలు పాలు కోళ్ల రైతుల పై తీవ్ర ప్రభావం పడి నష్టపోయే ప్రమాదం ఉన్నది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందనీ రైతులు పండించిన పత్తి ధర ఖచ్చితంగా తగ్గుతుందని, రైతులు మరింత బాధ, అప్పులకు గురవుతారని, ప్రధానమంత్రి మోడీ మాటలు మోసపూరితమని ఆరోపించారు. మన దేశ రైతులకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు. గత 11 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం పత్తి రైతులకు సి2౦50% స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరను ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. 2025 సంవత్సరంలో వ్యవసాయ వ్యయ కమిషన్ ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం పత్తి ధర క్వింటాకు పదివేల 75 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7,710 మాత్రమే ప్రకటించి క్వింటాకు రూ.2365 నష్టం కలిగిస్తున్నారని అన్నారు. దేశంలో అత్యధికంగా పత్తి పండించే రైతులే ఆత్మహత్యలకు గురవుతున్నారని ఈ క్రమంలో పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత తగ్గిపోయి ఆత్మహత్యల పరంపర మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

దేశంలో పత్తి సాగు విస్తీర్ణం దాదాపు 120.55 లక్షల హెక్టార్లు ఇది ప్రపంచంలోని మొత్తం పత్తి విస్తీర్ణంలో దాదాపు 36% ఉంటుందని పత్తి విస్తీర్ణం పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశం అని. రాష్ట్రాలలో,మహారాష్ట్ర పత్తి సాగులో అతిపెద్ద విస్తీర్ణం కలిగి ఉండగా తరువాత గుజరాత్ తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని పత్తి సాగులో దాదాపు 67% వర్షాధారంపై ఆధారపడి ఉంటుందన్నారు. అందుకని పత్తి రైతులకు గుదిబండగా మారే విదేశీ పత్తిపై 11% సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 2014 ఎన్నికల హామీ ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 3న అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించి తహసిల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని, గ్రామాల్లో పత్తి రైతుల సమావేశాలు నిర్వహించి, తీర్మానాన్ని ఆమోదించి, నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని పత్తికి క్వింటాలుకు రూ.10,075 ప్రకటించాలని 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే క్షేత్రస్థాయిలో రైతులను సమీకరించి ఉధృత ఆందోళనలకు రైతు సంఘాలు పూనుకుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వనపర్తి సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, కురుమన్న, తెలంగాణ రైతాంగ సమితి జిల్లా నాయకులు చింతకుంట మురళి, ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ సెక్రెటరీ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, ర్యాలీ..



**వేములవాడ, సెప్టెంబర్ 2 (తెలంగాణ సేన) :**కాళేశ్వరం కూలిందని,అవినీతి జరిగిందని పిసి గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై గౌరవ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ గారి ఇచ్చిన ధర్నా పిలుపు మేరకు వేములవాడ పట్టణ మరియు మండలం పార్టీ నాయకులు నిమ్మశెట్టి విజయ్,గోస్కుల రవి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో ధర్నా, రాస్తారోకో, ర్యాలీ నిర్వహించి పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తంచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ అనీ దానిని చిన్నగా చూపి ప్రజల చెవులో కాంగ్రెస్ నాయకులు పువ్వులు పెడుతున్నారని నిమ్మశెట్టి విజయ్ అన్నారు.కాళేశ్వరం అంటే మూడు అన్నారం,సుందిళ్ల,మేడిగడ్డ బ్యారేజీలు అనీ దానిలో 15 రిజర్వాయర్లు,21 పంపు హౌస్ లు,19 సబ్ స్టేషన్లు 1531 కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు,240 కిలో మీటర్ల టన్నెల్ సొరంగాలు,540మీటర్ల ఎత్తు రివర్స్ పంపింగ్ ద్వారా 40లక్షల ఎకరాలకు గత 6సంవత్సరాలు గా కెసిఆర్ ప్రభుత్వం సాగు నీరు అందించిందన్నారు.ఒకవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అన్నపూర్ణ పంపు హౌజ్ నుండి పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే లిఫ్ట్ ఆన్ చేసి మీడ్ మానేరు ద్వారా అనంతగిరి,కొండ పోచమ్మ,మల్లన్న సాగార్ ద్వారా హైదరాబాద్ కు నీళ్లు తిసుకపోతూనే,ఇటూ వేములవాడ ఎమ్మెల్యే ఫాజుల్ నగర్ రిజర్వాయర్ ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 40వేల ఎకరాలకు పంపులను ఆన్ చేస్తూ గతంలో నిల్లిచ్చారనీ ఇప్పుడేమో కాళేశ్వర కూలిందని ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మిస్తున్నారని విమర్శించారు.

ఇకనైనా కాళేశ్వరంపై కుట్ర చేయడం మానుకోండి..ప్రజలు చైతన్య వంతులు అన్ని గమనిస్తున్నారని అన్నారు.గత ఎన్నికల్లో తప్పుడు ప్రచారం దొంగ హామిలతో అధికారంలోకి ఎలా వచ్చారో నేడు కూడా కాళేశ్వరం లో అవినితి జరిగిందని కెసిఆర్ పై అవినితి మచ్చ వేసి స్థానిక ఎన్నికల్లో లబ్ధిపోందాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని మండిపడ్డారు. సిబిఐకి అప్పజెప్పడం అంటే రాష్ట్ర ప్రభుత్వం చేతులో ఉన్నా స్వయం ప్రతిపత్తి గలలు ఏసీబీ లకు కాకుండా కేంద్రంతో కుమ్మక్కై మోడి,రేవేంత్ రెడ్డి చేస్తున్నా కుట్రగా నిమ్మశెట్టి విజయ్ వర్ణించారు. ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేయడంలో భాగమే ఈ రిపేరు చేయకుండా కూలిందని కెసిఆర్ పై అవినితి నెపం వేసి కెసిఆర్ ఆనవాళ్లను చెరిపేయాలని విఫల ప్రయత్నం రేవేంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజంమెత్తారు ... కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపైన కుట్ర చేస్తున్నదనీ, తెలంగాణ వరప్రదాయిని కాలేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం కు అయిన ఖర్చు

94000వేయిల కోట్లైతే లక్ష కోట్ల అవినితి జరిగిందని విష ప్రచారం చేస్తున్నారని నిమ్మశెట్టి విజయ్ అన్నారు తోలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు.. తెలంగాణ నదీ జలాలను ఒక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నదన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేననీ, నిన్నటిదాకా సీబీఐపైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చారన్నారు.దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలన్నారు.ఇది ఖచ్చితంగా కాంగ్రెస్, బీజేపీ ఆడుతున్న నాటకం, చేస్తున్న కుట్రనన్నారు. కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చిన ఏ ఏజెన్సీకి ఇచ్చిన భయపడేది లేదన్నారు.

కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటా మన్నార .బెదిరింపులు,కేసులు మా పార్టీకి కొత్త కాదు, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైనా, త్యాగాలైనా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రామతీర్థపు రాజు,మారం కుమార్ సిరిగిరి చందు,జోగిని శంకర్,గోలి మహేష్,శ్రీకాంత్ గౌడ్,ప్రసాద్ రావు,కొండ కనకయ్య,ఎండి ఉమర్,వెంకట్ రెడ్డి,అంజత్ పాషా,నరాల దేవేందర్ వాసాల శ్రీనివాస్,సతీష్ రెడ్డి,అనిల్ కుమార్,సందిప్,అసద్,రాకేష్,రఫిక్,చిన్న శ్రీనివాస్,షాహిద్,పులి రవి గౌడ్,ఉన్నారు

# మానేరులో గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం

**సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వరదలో మృతి చెందిన పశువుల యజమానులకు రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కుల పంపిణీ**





గంభీరావుపేట, సెప్టెంబర్ 2 (తెలంగాణ సేన) : గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద గల్లంతైయిన వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది. అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను పంపిణీ చేసింది.

**ఆర్థిక సహాయం అందించి.. భరోసా కల్పించి..**

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మీకి రూ. ఐదు లక్షల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు.

**పశువుల యజమానులకు...**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గద్దమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్ కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గద్దమీది మణెమ్మకు రూ. లక్ష, ప్రవీణ్ గౌడ్ కు రూ. 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు జిల్లా పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తాసిల్దార్ ఎంపీడీవో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారుద.

# పశువులను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకువెళ్లవద్దు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**రైతులు, ప్రజలు, మత్స్యకారులు జాగ్రతగా ఉండాలి**

**గంభీరావుపేట మండలంలోని భారీ వర్షాలు, వరద ప్రవాహంతో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ లైన్ ల పరిశీలన**





**గంభీరావుపేట, సెప్టెంబర్ 2 (తెలంగాణ సేన) :** భారీ వర్షాల నేపథ్యంలో మానేరు ప్రవహించే గ్రామాల రైతులు, పశువుల యజమానులు మూగజీవాలను నీరు పారే ప్రాంతాలకు తీసుకువెళ్ళవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్, ఎంపీడీఓ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**ముధోల్, 02సెప్టెంబర్(తెలంగా ణ సేనా న్యూస్)** మండల కేంద్రమైన ముధోల్ లో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభి మానులు మంగళవారం జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందు గా గణేష్ నిమజ్జన శోభ యాత్రను ప్రారంభించి పవర్ స్టార్ అభిమాని అంజి గౌడ్ ఆధ్వర్యంలో తెలుగు ప్రజ ల అభిమాన నటుడు, జన సేన అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 54వ జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా అభిమా నులు స్వీట్లు పంచుకొని పవన్ కళ్యాణ్ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు బబ్లు గౌడ్, సాయిబాబా గౌడ్, సంజు, శ్రీనివాస్ గౌడ్, కిరణ్,చందు గౌడ్, తదితరులు ఉన్నారు

# ముధోల్ గణేష్ నిమజ్జనానికి భారీ బందోబస్తు

**- జిల్లా ఎస్పీ జానకి షర్మిల**



**ముధోల్, 02 సెప్టెంబర్(తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్:నియోజకవర్గ కేంద్రమైన ముధో ల్ లో గణేష్ నిమజ్జనానికి భారీ బందోబస్తును ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని మజీద్ చౌక్ లో ప్రధాన కూడళ్ల ను పరిశీలించి,గణేష్ నిమజ్జన శోభాయాత్ర ను ఎస్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా భైంసా ఎఎస్పీ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో బందోబ స్తును నిర్వహించడం జరుగుతుం దన్నారు.ఇద్దరు ఎఎస్పీలు, 6గురు సిఐలు, 20 మంది ఎస్ఐ లు, 200 మంది స్పెషల్ పోలీ సులచే గట్టి బందోబస్తు నిర్వహిస్తు న్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా ఎప్పటిక ప్పుడు పోలీసుల పర్యవేక్షణలో నిమజ్జనం జరుగుతుందని ఎస్పీ వెల్లడించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 03 - 09 - 2025

# బాసరలో ముమ్మరంగా కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

**గణేష్ నిమజ్జోత్సవానికి సర్వం సిద్ధం**





**తెలంగాణ సేన, సెప్టెంబర్ 02 ( ప్రతినిధి బాసర) :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రమైన బాసర గురువారం వేడుకలకు నిమజ్జనోత్సవం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. నిమజ్జోనోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బాసర గోదావరి ఏర్పాట్లను. గ్రామపంచాయతీ ఈవో ప్రసాద్ గౌడ్. అదేవిధంగా ప్రధాన రహదారులపై ఏర్పడ్డ గుంతలలో మొరం సైతం వేశారు. బాసర పరిసరాల్లో పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు, గోదావరికి వెళ్లే రహదారుల్లో, ఆలయ పరిసర ప్రాంతాల్లో పడేసిన చెత్తను ఎప్పటికప్పుడు సేకరిస్తున్నారు. దుర్వాసన రాకుండా, వ్యాధులు ప్రభలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. దోమలు వృద్ధి చెందకుండా రాత్రి వెళలో దోమల మందు స్ప్రే చేస్తున్నారు. . సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరును ప్రశంసిస్తున్న గ్రామస్తులు.వినాయక నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వాహకులకు పలు సలహాలు సూచనలు చేశారు అదేవిధంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గట్టి బందోబస్తును నిర్వహిస్తున్నారు. నిమజ్జనోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ప్రజలు సైతం తను వంతు బాధ్యతగా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. రెవెన్యూ- పోలీస్ సిబ్బంది. గ్రామపంచాయతీ సిబ్బంది -విద్యుత్ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు.

# దంచి కొడుతున్న వర్షం

**పొంగిపొర్లుతున్న వాగులు**



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కేంద్రం లో భారీ వర్షం పడగా మండలంలోని అన్ని గ్రామాల్లో అలుగు పోస్తున్న చెరువులు కుంటలు పొంగి పొర్లుతున్న వాగులు కొత్తగూడ నుండి పాకాల కు వెళ్లే గాదవాగు కొత్తపల్లి నుండి కొత్తగూడకు వెళ్లే పాకాల కు చేరే కొత్తపల్లి వాగులు వద్ద హెచ్చరికల బోర్డులు పెట్టి ప్రయాణికులకు సూచనలను ఇస్తూ.. వాగులను పరిశీలిస్తున్న కొత్తగూడ తహసిల్దార్ రాజు , స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇమ్మడి రాజకుమార్

# తెలంగాణలో ఏ ప్రభుత్వం వచ్చినా రైతే రాజు అని పొగుడుతారు

**ఇమ్మడి బాబు**



**నర్సంపేట తెలంగాణ సేన :** మన తెలంగాణలో ఏ ప్రభుత్వం వచ్చినా రైతే రాజు అని పొగుడుతలే చెబుతారు అని విశిష్ట సేవ నేషనల్ అవార్డు గ్రహీత దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ఈరోజు తెలంగాణలో చూసుకుంటే గత నెల రోజుల నుండి రైతులు పంటలు వేసి యూరియా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మరి మహిళలు రాత్రి పగలు అనే తేడా లేకుండా రాత్రి రెండు గంటల నుండి షాపులో గోదాముల ఎదుట నిలబడి వర్షాలను లెక్కచేయకుండా నిలబడి ఉంటే గోదాములో పనిచేసే ఆఫీసర్లు షాపులలో ఉండే షాపు యజమానులు ఇదిగో వస్తున్నాయి అదిగో వస్తున్నాయిఅని ఒక 20 రోజులు నుండి చెప్పుకుంటూ పోతున్నారు మరి ఇప్పుడు మల్ల కొత్తగా యూరియా గోదాములు దిగుతున్నాయి అని మల్ల స్టేట్మెంట్ ఇస్తున్నారు ఈ విషయంలో మన తెలంగాణలో నా అన్ని జిల్లాలో యూరియా గురించి ధర్నాలు చేసే అందరిని చూస్తున్నాము ఇప్పటికైనా ప్రభుత్వం తగుచర్య తీసుకుని యూరియా తీసుకొచ్చి రైతులకు కాపాడాలని దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిమాండ్ చేసినారు.

# ఆదివాసి రైతులకు మోసం



**కొత్తగూడ తెలంగాణ సేన :** సోసైటి లో సభ్యత్వం ఉన్న ఆదివాసీ గిరిజన రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం-తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ దొర డిమాండ్. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం-పొగళ్ళపల్లి లో సభ్యత్వం ఉన్న ఆదివాసీ గిరిజన రైతులకు కాకుండా యూరియాని వారికీ అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లు ఆదివాసీ గిరిజన రైతులను మోసం చేస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిగా ఏజెన్సీ మండల%శీ% అయిన కొత్తగూడెం లో ఏజెన్సీ చట్టాలు అమలులో ఉంటాయి చట్టలకు లోబడి మాత్రమే సొసైటీ లో రైతులకు సభ్యత్వం ఉంటుంది.ఏజెన్సీ లో ఉండే రైతులు ఎక్కువగా మొక్క జొన్న పంట పై ఆధార పడి అది కూడా సంవత్సర కాలం లో ఒకే పంట మీద ఆధార పడి జీవిస్తుంటారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ మొండి వైఖరి నీ పక్కన పెట్టి రైతులకు సరిపడా యూరియా నీ అందించాలని గత కొన్ని రోజులుగా సమయానికి యూరియా దొరకక సొసైటీ వద్ద రైతులు, మహిళలు,వృద్ధులు యూరియా కోసం చాలా ఇబ్బంది లు ఎదురుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ గారు స్పందించి కొత్తగూడెం మండలానికి సరిపడ యూరియాని అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ముదిరాజ్ గణేష్ లడ్డు రూ.31 వేలు



**ముధోల్, 02సెప్టెంబర్(తెలంగా ణ సేన న్యూస్)** మండల కేంద్రంలోని కోలి గల్లీ లోని ముదిరాజ్ గణేష్ లడ్డు వే లంపాట లో జీ. నర్సయ్య రూ .31వేలకు దక్కించుకున్నాడు. గత ఏడు రోజుల నుండి వినాయకుడి చేతిలో పూజల ను అందుకున్న వేలం పాట నిర్వ హించగా పోటాపోటీగా లడ్డు వేలం పాట జరగ్గా నర్సయ్య రూ. 31 వేలకు దక్కించు కావడంతో ముది రాజ్ గణేష్ కమిటీ సభ్యులు లడ్డు ను అందజేసి శాలువాతో ఘనం గా సన్మానించారు.

# వినాయకుడి మండపంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్



**బన్సీలాల్ పేట్, సెప్టెంబర్ 2 :** హిందూ ముస్లింల మధ్య సోదర భావం పెరిగేందుకు పండుగలు ఎంతో దోహదపడతాయి. సికింద్రాబాద్ లోని న్యూ బోయిగూడ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సునీల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపంలో బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు మహమ్మద్ అయూబ్, షాహబుద్దీన్, అన్వర్, మహమ్మద్ షకీల్ లను ఘనంగా సన్మానించారు. మతాలు వేరైనా మనందరం భారతీయులమే అని గర్వంగా చాటి చెప్పాలని వారు అన్నారు.

# కన్నుల పండుగగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

**-.పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల**

**-.ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సాంప్రదాయ వాయిద్యాలు**



**ముధోల్:నవంబర్ 02:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ లో మంగళవారం సాయంత్రం నుండి వినాయక నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. వివిధ గణేష్ మండలిల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విగ్నేశ్వరుడికి ఏడు రోజులపాటు శాస్త్రోక్తంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏడవ రోజు నిమజ్జనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామంలో ఎక్కడ చూసిన ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. వినాయక నిమజ్జనం శోభాయాత్ర సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర బందోబస్తు పరిశీలించి సిబ్బందికి సలహాలు ,సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై లంబోదరుడని ప్రతిష్ఠించి ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. లంబోదరుడికి వీడ్కోలు పలకడానికి మహిళలు మంగళహారతులతో తరలివచ్చారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు నిమజ్జనాన్ని పురస్కరించుకుని పారిశుధ్యం తో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.అదేవిధంగా వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఉత్సవ కమిటీ, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిమజ్జన ఉత్సవాలను నిర్వహించుకోవడానికి ఏర్పాట్లు చేశారు. సార్వజనిక్ గణేష్ మండలి వద్ద సాంప్రదాయ వాయిద్యాలతో నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏడు రోజులపాటు గ్రామంలో వివిధ మండలీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను సైతం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు నిర్వహించారు. శోభాయాత్రను తిలకించడానికి





చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కుటుంబ సభ్యులతో ప్రజలు తరలివచ్చారు. ఏఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ సిఐ జి. మల్లేష్, స్థానిక ఎస్సై సాయి కుమార్ ప్రత్యేకంగా బందోబస్తు పర్యవేక్షించారు. అనంతరం స్థానిక చెరువుతోపాటు పవిత్ర గోదావరి నదిలో వినాయకుడికి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా లో లడ్డు దక్కించుకున్న భక్తుడు



**ముధోల్,02సెప్టెంబర్ (తెలం గాణ** సేన న్యూస్) : నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత ఏడు రోజులుగా వినాయ కుని చేతి లో ఉన్న లడ్డు ను లక్కీ డ్రా లో గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గడ్డం రా మకృష్ణ సుభాష్ దక్కించుకు న్నాడు. మండల కేంద్రంలోని ధనగర్ గల్లీలో శివమల్లార్ యూత్ సభ్యులు వినాయకు డిని ప్రతిష్టించారు. ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు . దీంతో లడ్డు లక్కీ డ్రా లో గడ్డం రామకృష్ణ సుభాష్ దక్కించుకో వడంతో శివ మల్లర్ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించి లడ్డు అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం సుభాష్ మాట్లాడుతూ.. సమాజంలో సామాజిక సేవతో పాటు భక్తి మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో గ్రామ పెద్ద లు ,మాజీ విడిసి అధ్యక్షులు నారాయణ, మాజీ క్యాషియర్ సాయినాథ్, మాజీ ఎంపిటిసి భూమేష్, ఇడపోల్ల లస్మన్న, మాజీ వార్డ్ సభ్యులు భోజన్న, ముత్యలొల్ల గంగాధర్, ఇడపొ ల్ల పండరి, సంగోల్ల కిరణ్, రాజు, రవీందర్, విట్టల్,గడ్డం సురేష్,నాగేష్,అనిల్, బతినోళ్ళ సాయినాథ్, బాబు, మారుతి, విట్టల్, గంగాధర్, ప్రకాష్, గణేష్ తో పాటు తదితరులున్నారు

# పట్టణంలోని పలు వినాయకుల వద్ద పూజలు



**వేములవాడ, సెప్టెంబర్ 2 (తెలంగాణ సేన) :** గణేష్ నవరాత్రుల శుభ సందర్భంగా వేములవాడ పట్టణంలోని పలు వినాయకుల వద్ద ఈరోజు పట్టణ మాజీ సర్పంచ్ పొలాస నరేందర్ పూజలు నిర్వహించారు... శ్రీ గణేష్ నవరాత్రుల శుభ సందర్భంగా ఈ రోజు శుభాష్ నగర్ లోని 11 టైగర్స్ వారు ఏర్పాటు చేసిన వినాయకునివద్ద,విశ్వబ్రాహ్మణ వీధిలో బెస్ట్ బాయ్స్ యూత్ వారు ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని వద్ద,బద్ది పోచమ్మ అమ్మవారి గుడి సమీపంలో,సంధిలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునివద్ద ,శ్రీ బ్రహ్మంగారి ఆలయం వీధిలోని విఘ్నేశ్వరుడిని దర్శించుకొని,పూజలను నిర్వహించారు.



# సామాజిక ఆరోగ్య కేంద్రమును సందర్శించిన జిల్లా ఆరోగ్య సూపరిండెంట్





**ముధోల్, సెప్టెంబర్ 2,(తెలంగాణ సేన న్యూస్):** ముధోల్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రమును నిర్మల్ జిల్లా ఆరోగ్య సూపరిండెంట్ సుధాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిర్మల్ జిల్లా కలెక్టర్ మరియు ఆరోగ్య కమిషనర్ ఆదేశాల మేరకు ఆసుపత్రిని సంర్శించానని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావం వలన పాత ఆసుపత్రి భవనంతో పాటు సామాగ్రి దెబ్బతిందని పేర్కొన్నారు. ప్రస్తుత సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఐదుగురు డాక్టర్స్, స్టాఫ్ నర్స్ లు, స్టాఫ్ పూర్తి స్థాయిలో ఉన్నారని పేర్కొన్నారు. రోజువారీగా ఔట్ పేషెంట్ 400 మంది వస్తున్నారన్నారు.డెంగ్యూ కేసులు జిల్లాలో ఇప్పటి వరకు 20 నమోదు అయ్యాయని, అందులో ముధోల్ ఒకటి నమోదైందని అన్నారు. ఎప్పటికప్పుడు కేసుల వివరాలను కలెక్టర్, కమిషనర్ కు అందజేస్తూన్నామన్నారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నెమ్మదిగా చేస్తున్నారన్నారు. ఈ విషయం ఆసుపత్రి సూపరిండెంట్ జాధవ్ అనిల్ ముధోల్ శాశన సభ్యులకు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్ మహబూబ్ నగర్** జిల్లా వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు నాయకులు మాట్లాడుతూ రైతు రుణమాఫీ రీయింబర్స్మెంట్ ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ఆ మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల గుండెచప్పుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వరద బాధితులకి చేయూత

**జనసేన పార్టీ నాయకులు బుర్ర అజయ్ బబ్లు గౌడ్**

**జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరద బాధితులకు నిత్యవసర వస్తువుల పంపిణీ**



**వేములవాడ, సెప్టెంబర్ 2 (తెలంగాణ సేన) :** వేములవాడ నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షానికి ఇబ్బందులకు గురైన ప్రజలకి జనసేన పార్టీ నాయకులు బుర్ర అజయ్ బబ్లు గౌడ్ ఆధ్వర్యంలో 150 కుటుంబాలకు నిత్యవసర వస్తువుల పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాల కారణంగా రోజువారి కూలీకి వెళ్లే నిరుపేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు మా దృష్టికి రావడం దానికి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మేము చేయూతనివ్వడం వారికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది ఇలానే ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెంటాల మహేష్ , మారుతి శ్రావణ్, సాయి రాజ్,అక్షయ రెడ్డి, జయంత్ నిఖిల్ పాల్గొన్నారు..

# సరిగ్గా సంవత్సరం..

## మూడు రోజులు 'రావిరాల జలదిగ్బంధం'

## కట్ట మరమ్మతు చేయలే... ఇండ్లు ఇవ్వలే..

## రాష్ట్ర వ్యాప్తంగా కదిలించిన రావిరాల కష్టం...

## వర్షాకాలంలో ఎండిన చెరువు..

## గ్రామ వైపు కన్నెత్తి చూడని పాలకులు














**తెలంగాణసేన :** గడిచిన కాలం... జ్ఞాపకాలను, అనుభవాలను మన ముందుకు తీసుకొస్తుంది. కొన్ని జ్ఞాపకాలు మన హృదయాలను కలచి వేస్తాయి. కొన్ని అనుభవాలు కన్నీటిని తెప్పిస్తాయి.సరిగ్గా సంవత్సరం క్రితం మండలంలోని రావిరాల గ్రామం ప్రజలు అనుభవించిన కష్టం,ఆవేదన అటువంటిదే. ఆనాటి చీకటి రాత్రి, బిక్కుబిక్కుమంటూ గడిపిన క్షణాలు.. ఆ గ్రామంపై వదిలివెళ్లిన శాశ్వత గాయాలు...ఒక గ్రామం మొత్తం జలదిగ్బంధంలో చిక్కుకోవడం,ప్రజలు ప్రాణభయంతో తలదాచుకోవడం,ఊరు ఊరు కొట్టుకుపోతుందేమోనన్న భయం... ఇవన్నీ మనం సినిమాల్లో చూస్తాం, టీవీల్లో వింటాం.కానీ ఒక సామాన్య గ్రామంలో,సాధారణ ప్రజలు ఈ కఠిన వాస్తవాన్ని అనుభవించారు.సరిగ్గా గత సంవత్సరం,ఆగస్టు 31వ తేదీ... అర్ధరాత్రి... ఆకాశం కన్నీరు పెట్టుకుందా అన్నట్టుగా కుండపోతగా వర్షం కురిసింది. ఆ వర్షం రావిరాల గ్రామ ప్రజల జీవితాలను తారుమారు చేసింది.ఆ రాత్రి... ఎగువన కురిసిన వర్షాలకు రాజులకొత్తపల్లి పెద్ద చెరువు కట్ట తెగిపోయింది.ఆ నీటి ప్రవాహం ఏ ఉగ్ర నదిలా ఉప్పొంగి రావిరాల గ్రామం వైపు దూసుకొచ్చింది.ఆ వరద ఉధృతికి రావిరాల చెరువు కూడా పూర్తిగా తెగిపోయింది. చెరువు లేదు, కట్ట లేదు... కేవలం వరద హోరు, ప్రజల ఆర్తనాదాలు తప్ప ఏమీ వినిపించలేదు. ఆ రాత్రంతా ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతికారు.ఆ ఇళ్ల మధ్య నుండి ఉప్పొంగిన నీరు, ప్రవహించిన వరద, మొత్తం గ్రామం నిండా నీరు... ఊరంతా భయం, భయం, భయం! గ్రామం కొట్టుకుపోతుందేమోనన్న భయంతో... కనురెప్ప వాల్చకుండా ఆ రాత్రంతా బిక్కుబిక్కుమంటూ వెళ్ళదీసింది ఆ గ్రామం.

ఆ తర్వాత ఏం జరిగింది? గ్రామానికి వెళ్లే దారులు మొత్తం వరదనీటితో నిండిపోయాయి.రెండు రోజుల పాటు ఆ గ్రామం బయటి ప్రపంచానికి దూరమైపోయింది. ఎవ్వరికీ ఆ గ్రామంలో ఏం జరుగుతుందో తెలియదు. అక్కడి ప్రజల ఆవేదన, వారి ఆర్తనాదాలు ఎవ్వరికీ వినిపించలేదు. అది కేవలం ఒక గ్రామం అనుభవించిన కష్టం మాత్రమే కాదు. ఆనాడు యావత్ రాష్ట్రం ఈ వార్త విని కదిలిపోయింది. సామాన్యుల నుండి ఉన్నతాధికారుల వరకు... రాజకీయ నాయకుల నుండి మంత్రి వరకు... అందరూ ఆ గ్రామాన్ని సందర్శించారు.గొప్ప గొప్ప హామీలు ఇచ్చారు. "మీకు అండగా ఉంటాం", "మిమ్మల్ని ఆదుకుంటాం", "మీ కష్టాలను తీరుస్తాం" అని అందరూ చెప్పారు.

కానీ... ఒక సంవత్సరం గడిచిపోయింది. ఆ వాగ్దానాలు ఏమయ్యాయి?

గ్రామంలో అడుగుపెడితే, నేటికీ ఆ చెరువు కట్ట తెగినట్టే కనిపిస్తుంది.గత ఏడాది నష్టపోయిన రైతన్నలు ఈ సంవత్సరం కూడా నష్టపోయారు. చెరువు కట్ట మరమ్మతులు చేపట్టకపోవడంతో సాగునీరు అందక మూడు పంటలు వేయలేకపోతున్నారు. ఇది కేవలం ఒక పంట సమస్య కాదు, మూడు పంటల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఎకరా పొలాన్ని నమ్ముకొని జీవించే రైతన్నల బతుకు ఎలా? అని ఆలోచిస్తే మనకు కన్నీరు వస్తుంది.

మత్స్యకారుల పరిస్థితి మరింత దయనీయం. చెరువు తెగిపోవడంతో వారికి ఉపాధి లేదు. వారి బతుకులు రోడ్డున పడ్డాయి. ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు, మరోవైపు భవిష్యత్తు భయం వారిని వెంటాడుతున్నాయి. అంతేకాకుండా,మహిళలు పండుగలు కూడా చేసుకోవాలంటే భయపడుతున్నారు. బతుకమ్మ పండుగ ఎక్కడ ఆడాలని వారు ఆవేదన చెందుతున్నారు. పండుగకు కూడా ఒక సుందరమైన చెరువు కట్ట లేకపోవడం వారి బాధను సూచిస్తుంది.

ఇవన్నీ ఒకవైపు అయితే, ఇల్లు కోల్పోయిన పేదల పరిస్థితి మరింత విషాదకరం. ఆనాడు వరదల్లో ఇళ్లు కొట్టుకుపోయినా, నేటికీ వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదు. ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరు చేయలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరదల్లో సర్వస్వం కోల్పోయిన ఆ పేదల ఆవేదన ఎవరికీ పట్టదా? అని ఈ సందర్భంగా అడుగుతున్నాం.ఒక సంవత్సరం గడిచిపోయింది. ఆనాడు ఇచ్చిన వాగ్దానాలన్నీ గాలి మాటలయ్యాయా? ఎన్నికల సమయంలో హామీలు, కష్టకాలంలో వాగ్దానాలు... ఆ తర్వాత ఏమైపోతున్నాయి? రావిరాల ప్రజల ఆవేదనకు సమాధానం ఎవరు చెప్తారు? ఆనాడు వచ్చిన మంత్రులు, నాయకులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, ప్రజల ప్రతినిధులది.

మరి ఈ దుస్థితికి కారణం ఎవరు? ఈ ఆలస్యానికి బాధ్యత ఎవరిది?

# ఈ కొత్త రైల్వే లైన్ తో సికింద్రాబాద్ నుండి గుంటూరుకు మూడు గంటల్లోనే!



భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా రైల్వే విస్తరణకు కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ప్రయాణికులకు మౌలిక సదుపాయాలను కల్పించడానికి, రైల్వేను అభివృద్ధి చేయడానికి శతవిధాల కృషి చేస్తుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు మరింత విస్తృతమైన సేవలను అందించడానికి రైల్వే దృష్టి పెట్టింది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య రైలు ప్రయాణ వేగాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నల్లపాడు-బీబీనగర్ మధ్య రెండో రైల్వే లైన్ నల్లపాడు-బీబీనగర్ మధ్య రెండో రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు రెండు రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చనుంది.మొత్తం 248 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టును రూ. 2,853 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. ఇది ఆరు దశల్లో పూర్తవుతుంది. ఇప్పటికే విష్ణుపురం-కుక్కడం, కుక్కడం-వాలిగొండ మధ్య పనులు ప్రారంభమయ్యాయి. డిసెంబర్ నాటికి 30 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చెయ్యాలనే లక్ష్యం డిసెంబర్ నాటికి కనీసం 30 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కొత్త రైల్వే లైన్ లో పది పెద్ద బ్రిడ్జి లను, 259 చిన్న బ్రిడ్జి లను నిర్మిస్తారు. రెండవ దశలో నల్లపాడు నుండి బెల్లంకొండ మధ్య 56 కిలోమీటర్ల పనులు చేయవలసి ఉంది. దీనికి సంబంధించి టెండర్లను పిలవడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో దశ పనులకు ఏపీ, తెలంగాణాలలో భూసేకరణ ఈ ప్రాజెక్టుకు మొత్తం 200 హెక్టార్ల భూమి అవసరం కాగా అందులో 135 హెక్టార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, 65 హెక్టార్లు తెలంగాణ రాష్ట్రంలోనూ ఉన్నాయి. ప్రస్తుతం ఈ మార్గంలో సింగిల్ లైన్ మాత్రమే ఉండడం వల్ల రైళ్లు ఎదురెదురుగా వచ్చినప్పుడు ఒక రైలును స్టేషన్లోనే నిలిపివేయాల్సి వస్తుంది. ట్రాక్ సామర్థ్యాన్ని మించి రైళ్లు నడపడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది. గుంటూరు నుంచి సికింద్రాబాద్ కేవలం మూడు గంటల్లోనే ఈ మార్గంలో ఈ సమస్యను పరిష్కరించడం కోసమే కేంద్రం రెండో లైను నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఇక ఈ ప్రాజెక్టు పూర్తయితే గుంటూరు నుంచి సికింద్రాబాద్ కేవలం మూడు గంటల్లోనే చేరుకునే అవకాశం కలుగుతుంది. ఈ రైల్వే లైన్ వల్ల ప్రయాణికులకు వేగవంతమైన సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. అదనంగా కొత్త రైళ్లను కూడా ఈ మార్గంలో నడపడానికి అవకాశం ఉంటుంది. శుభవార్త.. పండుగ ప్రత్యేక రైళు ప్రకటించిన భారతీయ రైల్వే! ప్రయాణికుల సంఖ్య పెరిగే ఛాన్స్ దీనివల్ల ప్రయాణికుల సంఖ్య కూడా పెరుగుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే కి సంబంధించి మౌలిక సదుపాయాల విస్తరణలో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచనుంది.

# శ్రీవాణి ఆఫ్ లైన్ టికెట్ల జారీలో మార్పులు



ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం నాడు 70,310 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 21,866 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.49 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో మూడు కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 4 నుంచి 6 గంటల సమయం పట్టింది. క్యూ లైన్లు, కంపార్ట్‌మెంట్లల్లో వేచి ఉన్న భక్తులకు టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, పాలు, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.బ్రహ్మోత్సవాల వేళ కీలక నిర్ణయాలు, వాహన సేవలు - భక్తులకు ఇలా..!!" ఈ నెల 7న చంద్రగ్రహణం. ఈ కారణంగా శ్రీవారి ఆలయం మూతపడనుంది. మధ్యాహ్నం 3.30 గంటలకు భక్తుల దర్శనానంతరం ఆలయాన్ని మూసివేస్తారు. ఆ రోజంతా ఆలయాన్ని తెరవరు. మళ్లీ మరుసటిరోజు తెల్లవారుజామున 3 గంటల వరకు శ్రీవారి ఆలయం తలుపులను తెరుస్తారు అర్చకులు. సుమారు 12 గంటల పాటు ఆ ఏడుకొండలవాడి దర్శనం ఉండబోదు. సాధారణంగా గ్రహణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీగా వస్తోన్న విషయం తెలిసిందే. 7వ తేదీన ఆదివారం రాత్రి 9.50 నిమిషాలకు చంద్రగ్రహణం ప్రారంభౌతుంది. సోమవారం వేకువజామున 1.31 గంటలకు ముగుస్తుంది. 8న తెల్లవారు జామున 3 గంటలకు సుప్రభాత సేవతో ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు అర్చకులు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. 6 గంటలకు శ్రీవారి దర్శనం భక్తులకు పునః ప్రారంభమౌతుంది. ఆలయం తలుపులు మూసివేత వల్ల 8వ తేదీన వీఐపీ దర్శనానికి సంబంధించిన సిఫారసు లేఖలను టీటీడీ రద్దు చేసింది. ఎటువంటి సిఫారసు లేఖలను కూడా స్వీకరించబోమని తెలిపింది. 8వ తేదీర నేరుగా స్వామివారి దర్శనానికి వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులను మాత్రమే వీఐపీ బ్రేక్ దర్శనాలకు అనుమతిస్తామని వెల్లడించింది. దీంతో పాటు 7వ తేదిన శ్రీవాణి ఆఫ్ లైన్ దర్శనాల సమయంలో కూడా కొన్ని మార్పులు చేసింది టీటీడీ. ఆఫ్ లైన్ టికెట్ల జారీ సమయాన్ని మధ్యాహ్నం ఒంటి గంటకు మార్చింది. "సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కు కొత్త ఈ రెండు స్టేషన్లల్లో హాల్ట్ సౌకర్యం" అలాగే- ఈ నెల 16వ తేదీన కూడా వీఐపీ దర్శనాలు రద్దయ్యాయి. శ్రీవారి ఆలయంలో నిర్వహించనున్న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 15వ తేదిన వీఐపీ సిఫారసు లేఖలు టీటీడీ స్వీకరించదు. ఈ నెల సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు టీటీడీ అధికారులు.

# బీఆర్ఎస్ పనైపోయింది: కోమటిరెడ్డి

## కేసీఆర్ కుటుంబ కలహాలలో తాము తలదూర్చమన్న మంత్రి కోమటిరెడ్డి

## కాళేశ్వరం ప్రాజెక్టులో ఎవరు అవినీతికి పాల్పడ్డారో సీబీఐ విచారణలో తేలుతుందన్న మంత్రి కోమటిరెడ్డి

## మరో 15 ఏళ్లు కాంగ్రెస్ అధికారం ఖాయమన్న మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ ఆ పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పని అయిపోయినట్లేనని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి కోమటిరెడ్డి నిన్న మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత కలహాలు భగ్గుమంటున్నాయన్నారు.కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయకపోతే హరీశ్ రావు ఊరుకోరని, ఆయన స్వతంత్ర పార్టీ పెట్టుకునే పరిస్థితి ఉందని వినిపిస్తున్నదన్నారు. ఇటీవల కొందరు నేతలు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన నేపథ్యంలో కవిత అంశంపై తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పి పంపినట్లు తెలుస్తోందన్నారు.కేసీఆర్ కుటుంబ కలహాల్లో తాము తలదూర్చమని స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డి పై అసభ్య వ్యాఖ్యలు చేస్తే ప్రతిస్పందిస్తామని మంత్రి కోమటిరెడ్డి హెచ్చరించారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగినట్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో స్పష్టమైందన్నారు. దీనిపై విచారణ జరిపించాలని సీబీఐకి అప్పగించామని, ఎవరు అవినీతి చేశారో సీబీఐ విచారణలో బహిర్గతమవుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, మరో 15 సంవత్సరాలు ఆధిపత్యం కొనసాగుతుందని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ పార్టీని వదిలినందుకు చాలా బాధగా ఉంది

## కాంగ్రెస్‌కు ఇంద్రకరణ్ రెడ్డి షాక్!

## బీఆర్ఎస్‌ను వీడటంపై మాజీ మంత్రి అల్లోల ఆవేదన

## గులాబీ పార్టీని వదిలినందుకు బాధగా ఉందన్న ఇంద్రకరణ్ రెడ్డి

## ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా లేనని వ్యాఖ్య

## ప్రజలకు కాంగ్రెస్ పనుల గురించి చెప్పలేకపోతున్నానన్న అల్లోల



బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన ఏడాది తర్వాత మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను గులాబీ పార్టీని వదిలిపెట్టినందుకు చాలా బాధగా ఉందని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేయలేకపోతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి."బీఆర్ఎస్ పార్టీని వీడినందుకు నాకు బాధగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ నేను క్రియాశీలకంగా లేను. ప్రభుత్వ పనుల గురించి ప్రజలకు చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. కోనేరు కోనప్పను కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లగొట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని వెల్లడించారు.గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఆయన, 2024 మే నెలలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పట్లో దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

# మోదీకి 'దొంగతనాలు' అలవాటే: ఖర్గే

## ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఫైర్

## 'ఓట్ల చోరీ' ద్వారా బీహార్ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్న ఆరోపణ

## మోదీకి దొంగతనం చేయడం అలవాటంటూ తీవ్ర వ్యాఖ్యలు

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

## త్వరలోనే డబుల్ ఇంజన్ ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం

## పట్నాలో 'వోటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో ప్రసంగం



కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ'కి పాల్పడి గెలవాలని మోదీ ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. బీహార్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే మోదీ, అమిత్ షా ఇద్దరూ కలిసి ప్రజలను అణచివేస్తారని హెచ్చరించారు.పాట్నాలో విపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో ఖర్గే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మోదీకి 'చోరీ' చేయడం ఒక అలవాటుగా మారింది. ఓట్లు దొంగిలించడం, డబ్బు దొంగిలించడం, బ్యాంకులను దోచుకున్న వారికి అండగా నిలవడం వంటివి ఆయనకు అలవాటే" అని ఆరోపించారు. బీహార్ ఎన్నికలను ఎలాగైనా గెలవడానికి మోదీ ఓట్లను దొంగిలించే ప్రయత్నం చేస్తారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.త్వరలోనే ఎన్‌డీఏ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారం కోల్పోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. త్వరలో ఏర్పడబోయే ప్రభుత్వం పేదలు, మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాలదే అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ఈ యాత్రను అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు జరిగినా, బీహార్ ప్రజలు వెనక్కి తగ్గలేదని ఖర్గే పేర్కొన్నారు.

# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!










సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు. అనంతవిశ్వం నుంచి ఆధ్మాత్మిక తరంగాలను ఆయన కిరణాల ద్వారా జనులందరిపైనా కురిపించి తరింపజేస్తాడు.

### ఆయన రాకపోతే అంతమే

సూర్యుడు కాల స్వరూపుడు. సమయమూ భానుడూ వేరు వేరు కాదు. ఆదిత్యుడు ఆలస్యంగా ఉదయించే కాలాల్లో గడియారాలను ఓ గంట వెనక్కి మళ్లించడాన్నీ, ఆయన తొందరగా వచ్చే సమయాన వాటిని మళ్లీ అదే గంట

వ ం ు ం ద ం క ం

జరపడాన్నీ పాశ్చాత్య దేశాల్లో మనం గమనిస్తున్నాం. అంటే సూర్యుడి రథ చక్రానికి సమాంతరంగా గడియారం ముళ్లు నడుస్తాయి. నడవాలి కూడా! ఎందుకంటే, మనలో జీవశక్తిని మేల్కొలిపే ఆయన కిరణ శక్తి లేకపోతే శరీరం ఎలా పనిచేస్తుంది? అలాగని ఒక్క రోజూ, ఒక్క నిమిషమైనా ఆయన ఆలస్యం చేసిన దాఖలాలూ కనిపించవు. ఆ విషయం సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. ఏడాదిలో ఒక రోజు ఒక చోట ఎన్నింటికి ఉదయించి, ఎన్నింటికి అస్తమిస్తాడో మళ్లీ అదే రోజు ఠంచనుగా అదే సమయానికి తూరుపు వేదిక మీద వెలుగుల పువ్వుగా వికసిస్తాడు. అంటే 2025 జనవరి 1వ తేదీన హైదరాబాద్‌లో సూర్యోదయం 6:46 గంటలకు అయితే, 2035, 2050 అయినా సరే జనవరి ఒకటో తేదీ సూర్యోదయం 6:46 గంటలకే ఉంటుంది. అలాగే అస్తమయమూ. ఆ రోజు 5:53 సూర్యాస్తమయం అయితే మళ్లీ జనవరి 1 ఎప్పుడు వచ్చినా అదే సమయానికి పడమటి రేవున పయనమైపోతాడు. అంత నిక్కచ్చిగా ఉండబట్టే కాలాలు సక్రమంగా సాగుతున్నాయి. పంటలు పండి మనుషుల ఆకలి తీరుతున్నది. అదే సూర్యుడు ఒక్క 3 రోజులు కనిపించకపోతే వాయు మండలంలోని జలం ఘనీభవించి మంచు తుపాను చెలరేగుతుంది. భూమి అంతా అమాంతంగా చల్లబడిపోయి సమస్త ప్రాణికోటి అంతరించిపోతుంది. నిరంతరం ప్రభవించే వెచ్చటి కిరణాలతో మనల్ని చల్లగా కాపాడుతున్నాడు కనుకనే ఆయన ప్రత్యక్ష నారాయణుడు. భారతీయులు, భారతదేశం లాంటి పదాల్లోనే ఇక్కడి ప్రజలకు సూర్యుడు అంటే ఎంతో ప్రీతి అన్న విషయం దాగి ఉంది. భా అంటే ప్రకాశం, వెలుగు అనే అర్థాలున్నాయి. రతము అంటే ప్రేమ, ప్రీతి, మక్కువ. అలాగే భరతుడు అంటే అగ్నిహోత్రుడు. అంటే సూర్యుడే. భారతీయులు అంటే వెలుగు పైన మక్కువ కలిగిన వారు అని అర్థం. వెలుగు మరోపేరు అఖిల విద్యలకున్ అంటుంది శాస్త్రం. విద్యల మీదా, ఇంకా లోతుకు వెళితే జ్ఞానం మీదా మక్కువ కలిగిన వారు భారతీయులు. అందుకే భారతదేశం జ్ఞానభూమి అయింది. ఆ వెలుగుకు ప్రత్యక్ష స్వరూపుడు సూర్యుడు. అందుకే మన దగ్గర సూర్యుడికి దివాకర్, ప్రభాకర్, భాను, రవి, భాస్కర్, సూర్య, ఆదిత్య, తేజస్వి, సవిత, మిత్ర, అర్క, మార్తాండలాంటి పేర్లు లెక్కకు మిక్కిలి ఉంటాయి. ప్రపంచ వ్మాయంలో సూర్యుడికి ఇన్ని పేర్లు మరెక్కడా కనిపించవు. అదీ భారతీయులకు భానుడి మీద ఉన్న ప్రీతి. మన దేశంలో ఇప్పటికీ సూర్యుడిని చూడనిదే భోజనం ముట్టని వాళ్లు ఉన్నారు. మన దగ్గర వేదకాలంలోనే భూమికి సూర్యుడి నుంచి ఉన్న దూరాన్ని సుస్పష్టంగా లెక్కవేశారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడి కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు, అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఇక్కడ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే రామాయణంలోని ఓ విషయాన్ని చెప్పుకోవాలి. బాల్యంలో హనుమంతుడు నారింజ రంగులోని సూర్యుణ్ని చూసి పండు అనుకుని, తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం ఆయన వెళ్లిన దూరాన్ని, 'యుగ సహస్ర యోజన పరభాను' అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే 'యుగం.. 12000 ఏళ్లు, సహస్రం.. 1000, యోజనం.. 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు వెరసి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు. ఇది 'భూమి నుంచి సూర్యుడికి ఉన్న దూరం 14.98 కోట్ల కిలోమీటర్లు' అని శాస్త్రవేత్తలు చెబుతున్న లెక్కకు అటూ ఇటుగా సరిపోతుంది.

### నెలకో సూర్యుడు

సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యోపాసనకు ప్రత్యేక స్థానముంది. పంచాయతనాల్లో సౌరం ఒక ఆరాధనా పద్ధతి. అందులో సూర్యుడే ప్రధాన దేవత.

'నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతి స్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి నారాయణ శంకరాత్మనే'

'జగత్తుకు నీవే కన్ను. సృష్టి స్థితి లయలకు కారకుడివి. సత్వ రజో తమో గుణాలూ నీలోనే ఉంటాయి. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమైక్య మూర్తీ నమోస్తుతే' అంటూ ప్రార్థిస్తాం. భానుడు త్రిమూర్తుల సమైక్య రూపం కాబట్టే ప్రభాతంలో బ్రహ్మగా, మధ్యాహ్నం వేళ శివ స్వరూపుడిగా, సాయం సంధ్యలో విష్ణు రూపుడిగా కొలుస్తాం. భవిష్య, మార్కండేయ, బ్రహ్మాండ, విష్ణు పురాణాల్లో సూర్యమండల వర్ణన అద్భుతంగా ఉంటుంది. రామాయణ, మహాభారతాల్లో అనేక చోట్ల సూర్యుడి ప్రస్తావన కనిపిస్తుంది. ప్రశ్న, తైత్తరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకాది ఉపనిషత్తులూ ఆయన్ను అమిత బలవంతుడిగా చూపించాయి. అసలు వేదమంతా కలుపుకొంటే సూర్యమండలమే. సూర్యుడి జననానికి సంబంధించి పురాణేతిహాసాల్లో పలు రకాల కథలు ఉన్నాయి. బ్రహ్మపురాణం ప్రకారం కశ్యప ప్రజాపతి, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. తల్లి కడుపులో ఉండగా సూర్యుడి వేడి వల్ల గర్భం విచ్ఛిన్నమవుతుంది. దైవానుగ్రహంతో ఆ గర్భం నుంచే సూర్యుడు ప్రభవించాడంటారు. అందుకే సూర్యుడిని మృతాండుడు, మార్తాండుడు అనే పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ఒక్కడిగా కనిపించినా ఆయన చుట్టూ పెద్ద పరివారమే ఉంటుంది. ఏడు విభిన్న గణాలు ఉంటాయందులో. అందులో ద్వాదశ ఆదిత్యులు కూడా ఉన్నారు. మహాభారతం ప్రకారం.. వీళ్లంతా కశ్యప, అదితి సంతానమే. వీరి పేర్లు ధాత, మిత్ర, అర్యమ, ఇంద్ర, వరుణ, అంశు, భగ, వివస్వంత, పూష, సవిత, త్వష్ట, విష్ణు. వీళ్లు పన్నెండు మాసాల్లో సూర్యుడి శక్తిని పన్నెండు రకాలుగా భూమికి అందిస్తారు. ఇక మిగిలిన ఆరు గణాలు అప్సరస, రుషి, అసుర, సర్ప, యక్ష, గంధర్వులు. మొత్తంగా ఒక్కో సూర్యుడితో కలిసి వీళ్ల గణాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో నెలను పరిపాలిస్తారు. ఆ కారణంగానే మాసాలు మారుతున్న కొద్దీ ప్రకృతితో మన అనుభూతీ విభిన్నంగా ఉంటుంది.

### సీతమ్మ మనసుకు మందు

పవళించే భువనాలను తన పావన కిరణ స్పర్శతో మేలు కొలుపుతాడు భానుడు. ఆయన సరిగ్గా కనిపించని రోజు శరీరాన్ని బద్ధకం ఆవరిస్తుంది. రోజులపాటు భానుడి ప్రతాపం తగ్గిందా అది కుంగుబాటుగానూ మారుతుంది. అమెరికాలాంటి దేశాల్లో చలికాలంలో ప్రతి 10 మందిలో నలుగురిని మానసికమైన దిగులు ఆవరిస్తున్నదని అమెరికన్ సైకియాట్రీ అసోసియేషన్ ఒక అధ్యయనంలో వెల్లడించింది. అంతేకాదు తీవ్రమైన కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్‌లాంటి సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. ఐరోపా దేశాల్లోనూ ఈ సమస్య పెద్ద స్థాయిలోనే కనిపిస్తుంది. సూర్యరశ్మి సరిగ్గా సోకకపోతే శరీరంలో మెలటోనిన్, సెరటోనిన్ హార్మోన్ల స్థాయుల్లో తేడా రావడమే దీనికి కారణం. ఇవి నిద్రను, మనసుని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు సూర్యరశ్మి లేదా అంతకు సమానమైన కాంతి కలిగిన ప్రత్యేక లైట్లతో దీనికి 'లైట్ థెరపీ' అనే చికిత్స చేస్తారు. మొత్తంగా చెప్పాలంటే మానసిక సమస్యలకూ సూర్యుడే మందు. ఈ విషయం రామాయణంలో సీత విషయంలోనూ కనిపిస్తుంది. సీతను క్షోభకు గురిచేయాలని భావిస్తాడు రావణుడు. రామలక్ష్మణుల మాయా తలలను తెచ్చి, యుద్ధంలో చంపానంటూ ఆమె ముందుంచుతాడు. వాటిని చూసి కంపించిపోతుంది సీత. తీవ్ర దుఃఖితురాలైన ఆమెతో అసలు నిజాన్ని చెబుతుంది విభీషణుడి కూతురు. అది అబద్ధమని తెలిసినా ఆమె దిగ్భ్రమ నుంచి బయటికి రాలేకపోతుంది. ఆ శోకం నుంచి విముక్తి పొందేందుకు ధ్యానంలోకి వెళుతుందామె. ప్రభాకరుడిని ఆశ్రయించు అంటూ మది నుంచి వచ్చిన సూచనతో సూర్యుడికి నమస్కారం చేస్తుంది. ఆ విధంగా కుంగుబాటు నుంచి బయటపడిందట. అంతేకాదు, అవసరమైనప్పుడు అనన్య సామాన్యమైన బలాన్నీ సూర్యుడు అందిస్తాడు. అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు కీచకుడు. ఏదో ఒక సాకుతో తన మందిరానికి రప్పించుకుంటాడు. అక్కడికి వెళ్లవలసిన తప్పని పరిస్థితి ఏర్పడ్డప్పుడు సూర్యుడికి నమస్కారం చేసుకుంటుంది ద్రౌపది. అప్పుడు తన గణాల్లోంచి ఓ రాక్షసుడిని ఆమె వెంట అదృశ్య రూపంలో పంపుతాడు ప్రత్యక్ష నారాయణుడు. అంతే కీచకుడు ద్రౌపది చేయి పట్టుకోగానే చప్పున దూరి తన పని పూర్తిచేస్తాడు. మహా బలవంతుడిగా పేరున్న కీచకుడు కూడా ద్రౌపది చేయి విదల్చగానే ఆమడదూరంలో ఎగిరిపడి, వణికి పోతాడు.

### సూర్యకాంతికీ బీఎంఐకీ సంబంధం

సూర్యకాంతికీ, మనం ఎత్తుకు-వయసుకు తగ్గ బరువు ఉండటానికీ సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బాడీమాస్ ఇండెక్స్ (బీఎంఐ)గా పిలిచే ఇది చాలా కోణాల్లో మనం ఎండలో ఉండటం మీద ఆధారపడుతుంది. విటమిన్-డి అన్నది జీవక్రియ (మెటబాలిజం) బాగా జరగడానికి, తిన్న ఆహారంలోని క్యాలరీలు ఖర్చు అవ్వడానికి తోడ్పడుతుంది. విటమిన్-డి లోపం ఉన్న పిల్లల్లో జీవక్రియావేగం మందగించి ఊబకాయం తలెత్తుతున్నదట. మన శరీరంలోని లెప్టిన్ అనే హార్మోన్ ఆకలి లేదా, కడుపు నిండిన భావనలను నియంత్రిస్తుంది. ఇది సక్రమంగా విడుదలై పనిచేయడానికి సూర్యకాంతి సహకరిస్తుంది. ఉదయ, సాయంత్రాల్లో ఎండలో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉండటం, గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గడాన్ని జంతువుల మీద చేసిన వివిధ ప్రయోగాల్లో గుర్తించారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు సూర్యరశ్మి ఎంతగానో సహకరిస్తుంది. మెదడు ఏకాగ్రంగా పనిచేయడానికీ, మనసు ఆహ్లాదంగా ఉండటానికీ ఇదే కీలకం. శరీర గాయాలను మాన్పడంలోనూ ఎండ ప్రధాన పాత్ర పోషిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్తమాలాంటి ఎముక, శ్వాస సంబంధ వ్యాధుల నివారణకూ ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్ఫెక్షన్లను దరిచేరనీయకుండా చేయడమే కాదు, మనలోని రకరకాల హార్మోన్లను నియంత్రణలో ఉంచేందుకూ ఇది మూలంగా పనిచేస్తుంది. అందుకే 'ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్' అంటుంది శాస్త్రం. సూర్యుడు నమస్కార ప్రియుడు. ఆ కారణంగానే ఆరోగ్యం కోసం సూర్య నమస్కారాలను సూచిస్తుంది యోగ శాస్త్రం. సూర్య నమస్కారాలు మొత్తం 12 ఆసనాల సమాహారం. ఇందులో ప్రణామాసనంతో పాటు హస్త ఉత్థానాసనం, పాదహస్తాసనం, పర్వత, భుజంగాసనాల్లాంటివి ఉంటాయి. వీటన్నిటికీ ద్వాదశాదిత్యులకు సంబంధించిన మంత్రాలూ ఉంటాయి. అవి చదవడం, చదవకపోవడం అన్నది వ్యక్తిగత ఇష్టం. ఇక, ఉచ్ఛ్వాస నిశ్వాసలను సమన్వయం చేసుకుంటూ ఈ నమస్కారాలు చేయాలి. రక్తశుద్ధికి, రక్తప్రసరణ బాగా జరగడానికి, బరువు నియంత్రణలో ఉండటానికి, థైరాయిడ్, థైమస్‌లాంటి వివిధ గ్రంథులు సక్రమంగా పనిచేయడానికీ ఇవి బాగా ఉపకరిస్తాయి. వీటిలో ఒక్కొక్క ఆసనానికీ ఒక్కొక్క ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు చేతులు పైకెత్తి వెనక్కి వంగి చేసే హస్త ఉత్థానాసనం వల్ల వెన్ను బలంగా అవుతుంది, నడుము నొప్పులు రావు. అలాగే నడుము వంచి అరచేతులతో పాదాలను పట్టుకునే పాదహస్తాసనం వల్ల గుండెకు రక్తం బాగా సరఫరా అవుతుంది. మైగ్రెయిన్, బీపీలాంటివి నియంత్రణలో ఉంటాయి. పెరిగే పిల్లలు వీటిని సాధన చేస్తే శరీరం దృఢంగా తయారవుతుంది.

### అక్షయ మూర్తి

జగత్తుకు మూలకర్తా, పోషకుడూ అయిన సూర్యనారాయణ మూర్తి అనుగ్రహం అక్షయం. అది మనకు పురాణేతిహాసాల్లో పలు సందర్భాల్లో ప్రస్ఫుటం అవుతుంది. మహాభారతంలో పాండవుల వనవాస ఘట్టంలో అలాంటి కరుణామృత ధార దర్శనమిస్తుంది. కుంతీ పుత్రులు, పరివారంతో కలిసి అడవులకేగినప్పుడు వాళ్ల వెంట రుషి ముని గణం కూడా బయల్దేరుతుంది. 'అయ్యో నేనే రాజ్యాన్ని వదిలి, కుటుంబంతో కలిసి కానలకు పోతున్నాను. మేమంటే ఏదో కందమూలాలు తిని జీవిస్తాం. మిమ్మల్ని నేనెలా పోషించగలను. అయినా ఈ రాజ్యానికి రాజు దుర్యోధనుడు మీరు ఆయనతో ఉండాలి కదా' అంటాడు ధర్మరాజు. 'మాకు పదవులతో పనేం ఉంది. ధర్మం వెంటే ఉంటాం, ధర్మం గెలవడం కోసం తపస్సు చేస్తాం' అని వాళ్లూ పాండవులతో పాటు కదిలారు. ఆ సందర్భంలోనే ధర్మరాజు సూర్యుణ్ని ఉపాసిస్తాడు. ఆయన అవసరాన్ని గ్రహించి, అద్భుతాలకే అద్భుతం అయిన 'అక్షయ పాత్ర'ను ప్రసాదిస్తాడు భానుడు. ఏ పదార్థం ఎంత కావాలన్నా ఇస్తూ, వేల మంది ఆకలి తీర్చే ఆ అమృతభాండం ఆయన అపార కరుణకు నిదర్శనం. అంతెందుకు, రోజుకు పన్నెండు బారువుల బంగారాన్నిచ్చే 'శమంతక మణి'ని సత్రాజిత్తుకు వరంగా ఇచ్చిందీ ఆదిత్యుడే. అందుకే ఆయన అక్షయమూర్తి. ప్రత్యక్షనారాయణుడిని ఉపాసిస్తే జయం, అక్షయ శుభం కలుగుతుందన్నది వేదవాక్కు.

### ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్
### జయావహం జపేన్నిత్యమక్షయం పరమం శివమ్

అంటుంది ఆదిత్య హృదయంలోని మరో శ్లోకం. శాస్త్ర పరంగా జయం అంటే%ా% ధర్మ, అర్థ, కామ, మోక్షాలన్నిటా సంపూర్ణత్వాన్ని పొందడం. అలాంటి విజయవంతమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ ప్రత్యక్ష నారాయణుడిని ఈ పండుగ వాకిట వేడుకుందాం%ా% సూర్య నారాయణా వేద పారాయణా అంటూ మనస్ఫూర్తిగా పాడుకుందాం!

### తేజోమయం ఆదిత్య హృదయం

శ్రీరామచంద్రుడు రావణాసురుడితో యుద్ధంలో ఉన్నాడు. ఈయన అవతార పురుషుడైతే ఆయన తపోసంపన్నుడు. అనేక వరాలు పొందినవాడు. అందుకే, యుద్ధ సమయంలో దెబ్బ తిన్నా మళ్లీ మళ్లీ బలం పుంజుకుని తిరిగి వస్తున్నాడు. దీంతో సాక్షాత్తూ రామభద్రుడికే ఓసారి విపరీతమైన అలసట ఆవరించిందట. ఆ సమయంలోనే రాముణ్ని సమీపిస్తాడు అగస్త్య మహర్షి. 'రామచంద్రా! నీకు అమిత బలప్రదాయిని అయిన ఓ దివ్య స్తోత్రాన్ని ఉపదేశిస్తాను దానివల్ల యుద్ధంలో నువ్వు ఇట్టే విజయం సాధించగలవు' అంటూ ఉత్సాహపరుస్తాడు. అలా అగస్త్యుడు రాముడికి ఉపదేశించిన మంత్రమే, సూర్యగీతగా ప్రసిద్ధి చెందిన'ఆదిత్య హృదయం'. ఇందులో సూర్యుడి వైభవం ఉంటుంది. ఆయన ఈ సృష్టికి చేస్తున్న మేలు ఉంటుంది. సూర్యుడి నామాల ప్రస్తావన కనిపిస్తుంది. భానుణ్ని కొలవడం వల్ల ఎంతటి మహత్తర ప్రయోజనాలు లభిస్తాయన్న వివరమూ ఉంటుంది. అందులో ఒక శ్లోకం ఇలా చెబుతుంది

**సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః**
**ఏష దేవాసురగణాంల్లోకాన్ పాతి గభస్తిభిః**

సూర్యుడు సర్వదేవాత్మకుడు. ఆత్మ అనే పదానికి స్వరూపం, శరీరం అనే అర్థం కూడా ఉంది. అంటే సర్వదేవతలకూ స్వరూపం ఈయనే. అందరికీ ఆత్మ ఇతడు. తేజస్వి అనే పదానికి కాంతి అనే కాదు, బీజశక్తి అనే అర్థం కూడా ఉంది. అంతమంది దేవతల ఏకీకృత రూపమైన ఈ పరమాత్మ సర్వజగత్తునూ తనలో దాగి ఉన్న బీజాలతో వ్యాప్తి చేస్తున్నాడు. రశ్మిభావనః అంటే రశ్మలను కలిగించువాడు. రశ్మి%ా% అంటే అన్నప్రదాత. రశ్ములు అంటే సర్వ జీవులనూ పోషించే సూర్య కిరణ శక్తులు. అవి పై నుంచి కిందకి వస్తూ ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. సూర్య రశ్ములను ప్రకృతి అంతా పొందుతుంది. సూర్యుడి వెలుగు తగలగానే అప్పటివరకూ మొగ్గలుగా ఉన్నవి పువ్వులుగా విచ్చుకుంటాయి. పక్షులు గూళ్లు వదులుతాయి. పర్వతాలు, ఇతర జడ పదార్థాలు, చెట్లూ పుట్టలూ వాటి వాటి ధర్మానుసారం రశ్ముల్ని తీసుకుంటాయి. మనిషి శరీరం ఒకలా స్వీకరిస్తుంది. అన్ని దిక్కులా వ్యాపించి ఉండే ఈ కిరణాల నుంచి వసువులు మొదలైన దేవతలు కూడా ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ రశ్ములు ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. దేవతల ఆహారమేమిటో వారికి, మన ఆహారం మనకు, జంతువుల ఆహారం జంతువులకు%ా% ఆయనే ఇస్తున్నాడు. కాబట్టి ఆయన తేజస్వీ రశ్మిభావనః. ఆ సూర్యుడే తన చుట్టూ వ్యాపించి ఉన్న దేవ అసుర గణాలతో, ఆయన కిరణాల ద్వారా ఈ భూమిని పాలిస్తున్నాడు. ఇందులో సూర్యుడు పరమేశ్వరుడు ఎలా అయ్యాడో చెప్పారు. ఇక, ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల శుభాలకే శుభం జరుగుతుంది. దీర్ఘాయుష్షు, సంపద, బ్రహ్మ వర్చస్సు.. కలుగుతాయి. ఇది శోక వినాశిని, శత్రు నాశిని అని చెబుతాడు అగస్త్య మహర్షి. ఆయన మాట ప్రకారం రాముడు దీన్ని విని పఠనం చేశాడు. ఒకే ఒక్క దెబ్బలో రావణున్ని పడగొట్టి అఖండ విజయాన్ని సాధించాడు. అంతటి శక్తిమంతమైనది కాబట్టే సూర్య ఉపాసనా సంప్రదాయంలో దీనికి విశిష్ట స్థానముంది.

# ఘనం.. పీవీ వనం

## నేచురల్ ఆస్పిరిన్!



నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పొద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది. ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని 'నేచురల్ ఆస్పిరిన్' అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి ఎందుకంటే



దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### చర్మ సమస్యలకు..

శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది. దీంతో ఎలాంటి చర్మ సమస్యను అయినా సరే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా శరీరంపై వచ్చే దద్దుర్లు, పుండ్లు తగ్గిపోతాయి. గాయాలు కూడా త్వరగా మానిపోతాయి. మహిళలు ప్రసవం అనంతరం తమ పొట్టపై వచ్చే స్ట్రెచ్ మార్క్‌లను తగ్గించుకునేందుకు కూడా దవనం నూనె పనిచేస్తుంది. దీన్ని పొట్ట భాగంపై రోజూ మర్దనా చేస్తుంటే ఎలాంటి స్ట్రెచ్ మార్క్స్ అయినా సరే తగ్గిపోతాయి. మహిళలు ఈ నూనెను తరచూ వాడుతుంటే నెలసరి సరిగ్గా వస్తుంది. హార్మోన్ల సమస్యలు ఉండవు. అలాగే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కావాలంటే కూడా ఈ నూనెను పొట్టపై మర్దనా చేయవచ్చు.

## నక్కతోక తొక్కిన డ్రాగన్ కంట్రీ.. బయటపడ్డ వెయ్యి టన్నుల బంగారం కొండ.. లెక్కలు చూస్తే



చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది.చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది. ఇప్పటికే ప్రపంచంలో అతిపెద్ద గోల్డ్?సరఫరాదారుగా ఉన్న చైనాకు మరో జాక్?పాట్ తగిలినట్లైంది. భూమి లోపల 2 కిలోమీటర్ల లోతులో దీన్ని గుర్తించారు. డ్రిల్?చేసిన అనేక రాళ్లను పరిశీలిస్తే బంగారం ఆనవాళ్లు ఉన్నట్లు తేలింది. ఒకే చోట 1000 టన్నులు ఉందని చెబుతున్నారు. పైగా.. ఈ బంగారం ప్యూర్ క్వాలిటీతో ఉంది అంటున్నారు. ఇందులో నిజం ఉండోచ్చు. ఎందుకంటే.. బంగారం మిగతా లోహాలతో కలవదు. విడిగానే ఉంటుంది. అది దాని ప్రత్యేక లక్షణం. అందువల్ల భూమిలో బంగారం దొరికితే, అది ప్యూర్ గానే ఉంటుంది. ఈ బంగారం విలువ రూ.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇప్పటివరకు అతిపెద్ద బంగారు గని రికార్డు సౌత్?ఆఫ్రికాలోని 'సౌత్? డీప్? మైన్'? పేరు మీద ఉంది. ఈ గనిలో 930 టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయి. చైనాలో గుర్తించిన మైన్?ఈ రికార్డును బద్దలుగొట్టింది. ఓ అంచనా ప్రకారం.. 3 కిలోమీటర్ల పరిధిలో ఈ బంగారం ఉందట. ఏ దేశానికైనా బంగారం అతిపెద్ద శక్తిగా పరిగణిస్తారు. ఒక దేశం ఎంత బంగారం కలిగి ఉంటే అంత శక్తివంతంగా ఉంటుంది. ఇప్పటికే చైనా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం సరఫరాదారు. నిజంగా ఇక్కడ అంచనాలకు అనుగుణంగా బంగారం లభిస్తే.. ప్రపంచం గోల్డ్ మార్కెట్ డ్రాగన్ కంట్రీ శాసించడం ఖాయమని మార్కెట్ నిపుణుల అంచనా. ఈ బంగారు గని ఆ దేశ ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అందరూ భావిస్తున్నారు. చైనాలో కనిపించిన ఈ బంగారాన్ని ఎప్పటి లోగా వెలికి తీస్తారో చెప్పలేదు. అయితే.. ఇది అంత ఈజీగా అయ్యే పని మాత్రం కాదు. 2 కిలోమీటర్ల లోతు నుంచి బంగారాన్ని పైకి తేవాలంటే.. సంవత్సరాలు పడుగుతోంది. పైగా భారీ ఖర్చు అవుతోంది.

# మీరు ఎవరికైనా చెక్కు ఇస్తున్నారా?

# ఈ తప్పులు అస్సలు చేయకండి.. కొత్త నిబంధనలు!

అన్ని బ్యాంకులకు ఒకే ప్రక్రియ అమలు చేస్తారు. అంటే చెక్ బౌన్స్ కేసు ఏ బ్యాంకుకు సంబంధించినదైనా, అదే విధంగా చర్య తీసుకుంటారు. ఒక వ్యక్తి చెక్కు వరుసగా మూడుసార్లు బౌన్స్ అయితే, బ్యాంకు ఆ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.. చెక్ బౌన్స్‌కు సంబంధించిన విషయాలను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం, 1881లో పెద్ద మార్పులు చేసింది. ఇవి ఏప్రిల్ 1, 2025 నుండి అమల్లోకి వచ్చాయి. ఈ మార్పులు మోసాలను నిరోధించడం, చెల్లింపు వ్యవస్థను పారదర్శకంగా చేయడం, ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ మార్పులు, ప్రజలపై వాటి ప్రభావం గురించి తెలుసుకుందాం. కొత్త చట్టం ప్రకారం.. చెక్ బౌన్స్ కేసులలో దోషికి ఇప్పుడు మునుపటి కంటే కఠినంగా శిక్ష ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 138 ప్రకారం.. చెక్కు బౌన్స్ అయితే, నిందితుడికి రెండేళ్ల వరకు జైలు శిక్ష, చెక్కు మొత్తానికి రెండింతలు జరిమానా విధించవచ్చు.

**ఏటీఎంలో బటన్ రెండు సార్లు నొక్కితే పిన్ దొంగతనాన్ని నివారించవచ్చా?**

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఈ యాప్‌ను ఆన్‌లో ఉంచండి.. చలాన్ పడదు!

ఇలా చేస్తే మీ మొబైల్ వర్షంలో ఎంత తడిసినా ఎలాంటి సమస్య ఉండదు!

ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు..

బటన్ 2 సార్లు నొక్కితే %ూ× చీ% దొంగతనాన్ని నివారించవచ్చా

దీనితో పాటు కోర్టులో పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసుల విచారణ కూడా గతంలో కంటే వేగంగా జరుగుతుంది. ఇలాంటి కేసులను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థను కూడా అమలు చేసింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసులను




విచారించిన తర్వాత నిర్ణయాలు కూడా త్వరగా తీసుకుంటున్నారు. గతంలో చెక్కు బౌన్స్ అయిన నెలలోపు ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేయాల్సి ఉండేది. ఇప్పుడు దానిని మూడు నెలలకు పొడిగించారు. అంటే ఫిర్యాదుదారుడు తన పక్షాన్ని ప్రదర్శించడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. దీనితో పాటు, ఇప్పుడు చెక్ బౌన్స్‌కు సంబంధించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో చేయవచ్చు. అలాగే డిజిటల్ ఆధారాలు కూడా గుర్తిస్తారు. దీనివల్ల ఫిర్యాదు చేయడం సులభం అవుతుంది. అన్ని బ్యాంకులకు ఒకే ప్రక్రియ అమలు చేస్తారు. అంటే చెక్ బౌన్స్ కేసు ఏ బ్యాంకుకు సంబంధించినదైనా, అదే విధంగా చర్య తీసుకుంటారు. ఒక వ్యక్తి చెక్కు వరుసగా మూడుసార్లు బౌన్స్ అయితే, బ్యాంకు ఆ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.

**ఇలా మిమ్మల్ని మీరు కాపాడుకోండి:**

చెక్ బౌన్స్ కాకుండా ఉండటానికి మీ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ ఉంచుకోండి.

చెక్కుపై తేదీ, గ్రహీత పేరును సరిగ్గా పూరించండి.

మంచి నాణ్యత పెన్నును ఉపయోగించండి.

మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండండి.

## రూ.5 లక్షలు జీతం ఉన్న ఈ భారతీయ యువతకు ఏడాదిలోపే రూ. 45 లక్షల వేతనంతో ఆఫర్



దేవేష్ పోస్ట్‌కి చాలా స్పందనలు వచ్చాయి. వాస్తవానికి ఇదంతా అసాధ్యం. ఆయన చెబుతున్నది కట్టుకథ అని చాలా మంది కామెంట్లు చేస్తున్నారు. దీని తరువాత దేవేష్ వరుస పోస్ట్‌లను పోస్ట్ చేశాడు. యువ ఉద్యోగార్థులకు కొన్ని సలహాలు ఇచ్చాడు. 'సలహా ఇచ్చేంత అనుభవం నాకు సాధారణంగా ఉద్యోగుల జీతాలు రెట్టింపు కావడానికి ఏడు నుంచి ఎనిమిది సంవత్సరాలు పడుతుంది. అయితే, ఢిల్లీకి చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఒకే సంవత్సరంలో దాదాపు ఎనిమిది రెట్లు ఎక్కువ జీతం వచ్చే ఉద్యోగాన్ని పొందాడు. దీని గురించి ఆయన లో పోస్ట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ పోస్ట్ ప్రకారం.. అతను ప్రస్తుతం సంవత్సరానికి రూ. 5.5 లక్షల జీతం సంపాదిస్తున్నాడు. కానీ ఇప్పుడు అతనికి రూ. 45 లక్షల జీతంతో ఉద్యోగ ఆఫర్ వచ్చింది. ఆ వ్యక్తి పేరే దేవేష్. జీతం కంటే పనిపై ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సలహా ఇస్తున్నాడు. "నేను ఒక సంవత్సరం క్రితం లో రూ. 5.5 లక్షల తో పూర్తికాల కెరీర్‌ను ప్రారంభించాను." ఇప్పుడు, ఒక సంవత్సరం లోపు నాకు నుండి రూ. 45 లక్షల విలువైన ఉద్యోగ ఆఫర్ వచ్చింది. "నాలాంటి మధ్యతరగతి వ్యక్తికి ఇది ఇప్పటికీ ఒక కల లాంటిది" అని దేవేష్ తన పోస్ట్‌లో రాశారు.ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు.బటన్ 2 సార్లు నొక్కితే దొంగతనాన్ని నివారించవచ్చా దేవేష్ పోస్ట్‌కి చాలా స్పందనలు వచ్చాయి. వాస్తవానికి ఇదంతా అసాధ్యం. ఆయన చెబుతున్నది కట్టుకథ అని చాలా మంది కామెంట్లు చేస్తున్నారు. దీని తరువాత దేవేష్ వరుస పోస్ట్‌లను పోస్ట్ చేశాడు. యువ ఉద్యోగార్థులకు కొన్ని సలహాలు ఇచ్చాడు. 'సలహా ఇచ్చేంత అనుభవం నాకు లేకపోయినా, ఒక విషయం చెప్పాలనుకు ంటున్నాను.' మీ కెరీర్ ప్రారంభంలో డబ్బు కంటే పనికి ప్రాధాన్యత ఇవ్వండి. మీకు మంచి ప్యాకేజీ జాబ్ ఆఫర్ రాకపోయినా, తక్కువ జీతం వచ్చే ఉద్యోగం చేయండి. ఆపై పెద్ద ఎత్తుకు ఎదగండి.. మీరు ప్రొఫెషనల్ ప్రపంచంలోకి ప్రవేశించడం ముఖ్యం" అని దేవేష్ అన్నారు. "ఐదు నుండి ఆరు లక్షల రూపాయల ప్యాకేజీ పొందుతున్న వ్యక్తి 45 లక్షల రూపాయల జీతం ప్యాకేజీకి ఎలా వచ్చిందని చాలామంది ఆశ్చర్యపోతున్నారు." ప్రముఖ కంపెనీలలో బేసిక్ సాలరీ, ముందుగానే నిర్ణయించబడతాయి. ఆ కంపెనీలు మీ మునుపటి జీతంతో మీ వేతనాన్ని నిర్ణయించవు. అందరికీ ఒకే జీతం ఉంటుంది అని దేవేష్ వివరించాడు. దేవేష్ తన పోస్ట్‌లో పైన పేర్కొన్న అనేది మొదలైన టెక్నాలజీ కంపెనీలను సూచిస్తుంది.

# ఎస్ఐపీ ఇన్వెస్టర్లకు శుభవార్త.. ఈ టిప్స్‌తో ఆపద వేళ ఆర్థిక భరోసా

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానాలు కూడా మారుతున్నాయి. గతంలో స్థిర ఆదాయ పథకాలైన చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టేవారు. అయితే క్రమేపి సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ వంటి పథకాల్లో పెట్టుబడికి ఆసక్తి చూపతున్నారు. అయితే ఇలాంటి పథకాల వల్ల రాబడి బాగానే ఉన్నా అత్యవసర సమయాల్లో నగదు లిక్విడిటీ అనేది సమస్య మారుతుంది. ఈ నేపథ్యంలో ఎస్ఐపీ పెట్టుబడిదారులు అత్యవసర నిధి ఎలా సమకూర్చుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్‌లో పెట్టుబడి పెడుతూనే అత్యవసర నిధిని పునర్నిర్మించడం అనేది దీర్ఘకాలిక ఆర్థిక భరోసాకు చాలా అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేస్తే ఊహించని ఖర్చుల వల్ల మీ పొదుపు ప్రయాణం ఆగకుండా ఉంటుందని చెబుతున్నారు. కొన్ని ఆలోచనాత్మక సర్దుబాట్లతో మీ పెట్టుబడి లక్ష్యాలను విచ్ఛిన్నం కాకుండా జాగ్రత్త పడవచ్చని చెబుతున్నారు. నెలకు రూ. 80,000 సంపాదించే పెట్టుబడిదారు%ఎఱ% నెలవారీ జీవన వ్యయాల కోసం రూ.60,000 కేటాయించి, రూ. 20,000 ఎస్ఐపీలో పెట్టుబడులకు వెళుతుంది. అయితే అనుకోని సందర్భంలో అవసరం వచ్చినప్పుడు కచ్చితంగా రూ.60 వేల నుంచే పొదుపు చేయాలని కానీ ఎస్ఐపీ పెట్టుబడిని విచ్ఛిన్నం చేయకూడదని చెబుతున్నారు. అలాగే రోజువారీ ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఐపీ పెట్టుబడిదారులు ఖర్చుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? చూద్దాం.

**ఖర్చుల నివారణ**

మీ నెలవారీ రూ.60,000 ఖర్చుల్లో మళ్లీ ఎంత పొదుపు చేస్తామో? అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. భోజనం, వినోదం, ప్రీమియం సభ్యత్వాలు లేదా బ్రాండెడ్ కొనుగోళ్లకు నెలకు రూ.5,000 రూ.10,000 వరకు ఖర్చు పెడతారని వీటి తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఈ సొమ్మును మీ అత్యవసర కార్పస్ వైపు పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు.

**బోనస్‌లుజి**

ఏదైనా వార్షిక బోనస్, బహుమతి డబ్బు, క్యాష్ బ్యాక్ లేదా సైడ్ గిగ్ల నుండి వచ్చే ఆదాయం నేరుగా అత్యవసర నిధిగా ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి రాబడి అప్పుడప్పుడు ఉంటుంది కాబట్టి వాటిని జీవనశైలి మెరుగుదలలకు ఖర్చు చేయకూడదని స్పష్టం చేస్తున్నారు.

**నెలకు రూ. 10వేలతో రూ. 1.6 కోట్ల సంపద.. ఇదెలా సాధ్యం?**

పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్.. మళ్లీ తగ్గిన బంగారం ధర..తులం ఎంతంటే

కేవలం రూ.49కే అన్‌లిమిటెడ్ ఇంటర్నెట్.. ఈ చౌక ప్లాన్స్

ఆధార్ బయోమెట్రిక్ వివరాలను ఎలా లాక్ చేయాలి?.. సింపుల్ స్టెప్స్!




తాత్కాలిక ఎస్:పీ తగ్గింపు (హైబ్రిడ్ వ్యూహం)

ఖర్చులను తగ్గించడం కుదరని పక్షంలో మూడు నెలల పాటు ఎస్ఐపీల్లో విరాళాలలో తాత్కాలికంగా రూ. 5,000 తగ్గింపును పరిగణించండి. ఖర్చు పొదుపులో రూ. 10,000తో కలిపి, ఇది మీ అత్యవసర నిధికి నెలకు రూ. 15,000 కేటాయించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ నిధి ప్రాథమిక స్థాయికి (రూ. 30,000-రూ. 40,000) చేరుకున్న తర్వాత మీరు మీ పూర్తి ఎస్ఐపీ విరాళాలను తిరిగి ప్రారంభించవచ్చు. క్లిష్ట సమయాల్లో ఎస్ఐపీలను పాజ్ చేయడం వల్ల నష్టాలు తగ్గుతాయనే నమ్మకం ఒక "కల్పితకథ" అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు.. అద్భుతమైన ప్రభుత్వ స్కీమ్!



దేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా కనీసం రూ.1,000 డిపాజిట్ చేయడం ద్వారా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం కాల వ్యవధి 5 ??సంవత్సరాలు. రేటు సవరణ కోసం ప్రతి త్రైమాసికంలో సమీక్షించబడే ఈ పొదుపు పథకం. ప్రస్తుతం సంవత్సరానికి.. గత 8-10 నెలలుగా స్టాక్ మార్కెట్ ఒడిదుడుకుల్లో ఉంది. ఈ కారణంగా చాలా మంది స్టాక్ మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడానికి దూరంగా ఉన్నారు. వారి డబ్బు 100 శాతం సురక్షితంగా ఉన్న ప్రదేశాల కోసం చూస్తున్నారు. మీకు ప్రభుత్వం అటువంటి జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు కొన్ని లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే 5 సంవత్సరాలలో రూ. 22 లక్షల నిధిని సేకరించవచ్చు. దేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా కనీసం రూ.1,000 డిపాజిట్ చేయడం ద్వారా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం కాల వ్యవధి 5 ??సంవత్సరాలు. రేటు సవరణ కోసం ప్రతి త్రైమాసికంలో సమీక్షించబడే ఈ పొదుపు పథకం. ప్రస్తుతం సంవత్సరానికి 7.7% రేటుతో వడ్డీని అందిస్తోంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80% కింద రావడంతో డిపాజిటర్లకు పన్ను ప్రయోజనాలు కూడా లభిస్తాయి. పథకంలో పెట్టుబడికి గరిష్ట పరిమితి లేదు. కానీ పాత పన్ను విధానం ప్రకారం.. రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడిపై మాత్రమే పన్ను ప్రయోజనం లభిస్తుంది. అయితే %చీూజ% నుండి వచ్చే వడ్డీపై "ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయం" అనే శీర్షిక కింద పన్ను విధిస్తారు. మొత్తం మీద పథకం పెట్టుబడి, పన్ను ఆదా అనే ద్వంద్వ ప్రయోజనంతో వస్తుంది. ఇండియా పోస్ట్ ప్రకారం.. పథకం 5 సంవత్సరాల కాలానికి 7.7% వార్షిక చక్రవడ్డీని అందిస్తుంది. మీరు 5 సంవత్సరాల తర్వాత కూడా పెట్టుబడిని కొనసాగించాలనుకుంటే పోస్టాఫీసు ద్వారా మీకు కొత్త సర్టిఫికేట్ అందిస్తారు.

**మీరు లో ఎంత పెట్టుబడి పెట్టవచ్చు?**

మీరు పథకంలో రూ. 100, రూ. 500, రూ. 1000, రూ. 5000, రూ. 10,000 లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టవచ్చు. ప్రభుత్వ పథకంలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి ఎటువంటి పరిమితి లేదు. 5 సంవత్సరాలలో రూ. 22 లక్షల నిధిని సృష్టించడం గురించి సమాచారం తెలుసుకుందాం.

ఈ విధంగా మీరు రూ. 22 లక్షల నిధిని సృష్టించవచ్చు:

పథకంలో ఒకేసారి రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి.

ఈ పథకంలో మీరు 7.7% చొప్పున వార్షిక చక్రవడ్డీని పొందుతారు.

పథకంలో మీరు 5 సంవత్సరాలు మాత్రమే డబ్బు డిపాజిట్ చేయాలి.

మెచ్యూరిటీ సమయంలో మీకు రూ. 21,73,551 లభిస్తుంది.

మీరు లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తే, మీకు రూ.6,73,551 వడ్డీ లభిస్తుంది.

## రిస్క్ తగ్గించుకునేందుకు బ్యాంకుల ఎత్తుగడ..

## రుణం కావాలంటే హామీ ఉండాల్సిందే..!




ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవడం అనేది సర్వసాధారణ విషయంగా మారింది. ఈ నేపథ్యంలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు వివిధ రకాల లోన్లను వినియోగదారులకు అందిస్తూ ఉంటాయి. కొన్ని రకాల లోన్లు ఎలాంటి హామీ లేకుండా ఇవ్వడంతో బ్యాంకులు నష్టపోయే పరిస్థితి కూడా ఉంది. కాబట్టి ఈ తరహా రిస్క్ తగ్గించుకునేందుకు బ్యాంకులు హామీ లేకుండా ఇచ్చే రుణాలను తగ్గిస్తున్నాయి. భారతీయ బ్యాంకులు అన్ సెక్యూర్డ్ క్రెడిట్‌కు గురికావడాన్ని తగ్గించుకుంటున్నందున షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి ఆర్థిక ఆస్తులపై సెక్యూర్డ్ రుణాలను అందించేందుకు మొగ్గు చూపుతున్నాయని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల వెల్లడైన బ్యాంకింగ్ రంగ డేటా ప్రకారం 2025 ఆర్థిక సంవత్సరంలో సెక్యూరిటీలపై రుణాలు 18 శాతం పెరిగాయి. బంగారు రుణాలు 103 శాతం పెరుగుదలతో రెట్టింపయ్యాయని పేర్కొన్నారు. ఈ పెరుగుదల పర్సనల్ లోన్స్ విషయంలో చాలా తక్కువగా ఉంది. పర్సనల్ లోన్స్ గతేడాది 20.7 శాతం నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 7.9 శాతానికి తగ్గింది. ఈ సెక్యూర్డ్ రుణాలు తరచుగా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాలుగా పేర్కొంటూ ఉంటారు. అయితే ఈ రుణాలపై కూడా కొంత రిస్క్ ఉంటుంది. తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మార్కెట్ అస్థిరతతో హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అయితే తాకట్టు పెట్టిన ఆస్తి విలువ తగ్గితే రుణగ్రహీతలు అదనపు ఆస్తులను తాకట్టు పెట్టాల్సి ఉంటుంది. లేకపోతే అదనపు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రెండు ఆప్షన్లు కుదరకపోతే జరిమానా వడ్డీ రేట్లను ఎదుర్కోవాలి. అయితే ఈ వడ్డీ ప్రామాణిక రేట్ల కంటే 3 శాతం పాయింట్లు ఎక్కువగా ఉంటుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ లోన్-టు-వాల్యూను నియంత్రిస్తుంది (ఎల్టివి) అటువంటి రుణాలకు నిష్పత్తిగా పేర్కొంటారు. డీమ్యాట్ రూపంలో ఉన్న ఈక్విటీలు, ఈక్విటీ-ఆధారిత మ్యూచువల్ ఫండ్లకు పరిమితి 75 శాతంగా ఉంటుంది. భౌతిక రూపంలో ఉన్న షేర్లకు ఇది 50 శాతానికి తగ్గుతుంది.

## చమురు మరింత చౌక

## భారత్‌కు తగ్గింపు ధరపై రష్యా పంపిణీ



రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం విదితమే. ఈ కారణంగానే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై 25 శాతం అదనపు సుంకాలు విధించారు. అయినప్పటికీ భారత ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు ఈ విషయంలో అమెరికా ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తూనే ఉన్నాయి. దీంతో చమురు ధరను రష్యా మరింత తగ్గించింది. బ్రెంట్ ధరతో పోలిస్తే బ్యారెల్ పై 3 నుంచి 4 డాలర్ల వరకు తక్కువ ధరకు సరఫరా చేయడానికి అంగీకరించింది.ఈ తగ్గింపు ధరలు సెప్టెంబర్ చివరి వారం, అక్టోబర్ నెలలో జరిపే కొనుగోళ్లకు వర్తిస్తాయని రష్యా ప్రకటించింది. ఈ విషయాన్ని రష్యా గ్రిడ్ నుంచి చమురు ఆఫర్ అందుకున్న వ్యక్తులు ఓ మీడియా సంస్థకు వెల్లడించారు. గత వారం జరిగిన ఉరల్స్ గ్రేడ్ చమురు కొనుగోలులో బ్యారెల్‌కు 2.5 డాలర్ల డిస్కౌంట్ లభించినట్లు సమాచారం. ప్రస్తుతం మన మొత్తం దిగుమతుల్లో రష్యా వాటానే 31.4 శాతంగా ఉండగా.. ఆ తర్వాతి స్థానాల్లో ఇరాక్ (17.1 శాతం), సౌదీ అరేబియా (16.1 శాతం), యూఏఈ (11.8 శాతం) ఉన్నాయి. రష్యా ఎగుమతి చేసే వాటిల్లో ఉరల్స్ ముఖ్యమైన చమురు రకం. ఇటీవల కాలంలో సముద్ర మార్గం ద్వారా రష్యా ఉరల్స్ చమురును దిగుమతి చేసుకొంటున్న దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది.





# మంచు విష్ణు ఓటీటీకి టైం ఫిక్స్.. ఎప్పటి నుండి స్ట్రీమింగ్ అంటే..!

మంచు విష్ణు ప్రధాన పాత్రలో మైథలాజికల్ నేపథ్యంలో తెరకెక్కిన భారీ చిత్రం 'కన్నప్ప' థియేటర్లలో మంచి విజయాన్ని నమోదు చేసింది. పాన్-ఇండియా స్థాయిలో రూపొందిన ఈ సినిమాను ఐదు భాషల్లో విడుదల చేశారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో విడుదలైన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. బాలీవుడ్‌కి చెందిన ప్రముఖ దర్శకుడు అయిన ముఖేష్, 'మహాభారతం' సీరీస్‌తో మంచి గుర్తింపు పొందారు. ఇక ఈ చిత్రానికి మోహన్ బాబు నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రంలో గెస్ట్ రోల్స్ లో మోహన్ బాబు, శివబాలాజీ, ప్రభాస్ (రుద్రుడిగా), అక్షయ్ కుమార్ (శివుడిగా), కాజల్ అగర్వాల్ (పార్వతిగా), మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, శరత్ కుమార్, ప్రీతి ముకుందన్,మధుబాల,బ్రహ్మానందం, రఘుబాబు తదితరులు నటించారు. సినిమా అధిక భాగం న్యూజిలాండ్‌లో చిత్రీకరించబడింది. అనేక వాయిదాల తర్వాత చివరకు జూన్ 27న థియేటర్లలో విడుదలైంది. ఓటీటీ రిలీజ్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్న అభిమానులకి గుడ్ న్యూస్ చెప్పారు మేకర్స్. సెప్టెంబర్ 4 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ మూవీ స్ట్రీమింగ్ కానుంది. కన్నప్ప సినిమా థియేటర్లలో ఓ మోస్తరు విజయం సాధించింది. అయితే ఈ సినిమా ఓటీటీ విడుదలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. సాధారణంగా సినిమా విడుదలై 7-8 వారాల వ్యవధిలో ఓటీటీలోకి వచ్చేస్తుంది. అయితే కన్నప్ప విడుదలై దాదాపు 10 వారాలు గడుస్తున్నా ఓటీటీ రిలీజ్‌పై క్లారిటీ రాలేదు.ఎట్టకేలకి ఈ రోజు మేకర్స్ ప్రకటించారు. ఇక ఈ మూవీని థియేటర్స్‌లో మిస్ అయిన వారు ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయవచ్చు. ముఖ్యంగా ప్రభాస్ కోసం ఈ మూవీని ఎక్కువగా చూసే ఛాన్స్ ఉంది.



# నీతో అద్భుతమైన జ్ఞాపకాలు.. ఇక గుడ్ బై

విక్టరీ వెంకటేశ్ ఎమోషనల్ అయ్యాడు. తన పెంపుడు శునకం గూగుల్ చనిపోవడంతో బాధపడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. దానితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు. ఇక వీడ్కోలు అని రాసుకొచ్చాడు. 'మా ప్రియమైన గూగుల్. గత 12 ఏళ్లుగా మా జీవితాల్లో నువ్వు భాగమయ్యావు. ఎంతో ప్రేమని పంచావు. అందమైన జ్ఞాపకాలని ఇచ్చావు. నువ్వే మా సన్‌షైన్. ఇక నీకు వీడ్కోలు. నువ్వు లేని శూన్యత మాటల్లో వర్ణించలేనిది. నేను నిన్ను ఎప్పటికీ మిస్ అవుతూనే ఉంటాను డియర్ ఫ్రెండ్' అని వెంకటేశ్ తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టాడు. దీనికి నటి ఖుష్బూ కూడా కామెంట్ చేసింది. ఓం శాంతి అని రాసుకొచ్చింది. వెంకటేశ్ సినిమాల విషయానికొస్తే ఈ ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించాడు. రీసెంట్‌గానే త్రివిక్రమ్‌తో మూవీ చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఇది కూడా కుటుంబ కథా చిత్రం అని తెలుస్తోంది. త్వరలో షూటింగ్ మొదలుకానుంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమాని థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నారు.



# ఆర్జీవీతో డ్యాన్స్ చేయించిన జగపతి బాబు



టాలీవుడ్ సీనియర్ హీరో జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న జీ తెలుగు రియాలిటీ టాక్ షో జయమ్ము నిశ్చయమ్మురా శ్రోతలను ఎంతగానో అలరిస్తోంది. ప్రతి వారం ప్రత్యేక అతిథులతో వినోదాన్ని పంచే ఈ షోకు తాజా ఎపిసోడ్ మరింత స్పెషల్‌గా మారింది. ఈ వారం గెస్టులుగా సెన్సేషనల్ డైరెక్టర్లు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ), సందీప్ రెడ్డి వంగా హాజరై షోకు హైలైట్‌గా మారనున్నారు. ఇద్దరూ సినిమాల పరంగా ఎంత విభిన్నమైన శైలిలో ఉన్నా ఒకే స్టేజ్‌పై కలిసినప్పుడు మాత్రం నవ్వులు, సరదా, కాస్త ఫైర్‌తో ప్రేక్షకులని అలరిస్తుంటారు. తాజాగా షోకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, ఇందులో ఇద్దరూ కలిసి చేసిన చిలిపితనం, జోక్స్, బోల్డ్ కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా సందీప్ వంగా "ఆర్జీవీ నా ఫేవరెట్ డైరెక్టర్" అని కొన్నిసార్లు చెప్పిన నేపథ్యంలో, వీరిద్దరూ కలిసి మాట్లాడిన అంశాలు ఆసక్తికరంగా మారాయి. ఆర్జీవిని సైతాన్ అని జగపతి బాబు అనడం, డెవిల్-యానిమల్ పక్క పక్కనే ఉంటే ఎంత ముద్దుగో ఉందో అని చెప్పడం ప్రోమోకి హైలైట్‌గా మారాయి.మరోవైపు ప్రోమో మొదట్లో ఆర్జీవి డ్యాన్స్ వేయడం కూడా షోకి హైలైట్. మొత్తానికి ఈ ఎపిసోడ్ మాత్రం ప్రేక్షకులకి ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ మాస్ కాంబినేషన్ ఎపిసోడ్‌ను సెప్టెంబర్ 7, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారం చేయనున్నారు. ప్రోమో చూసినవాళ్లు మాత్రం .. "ఫుల్ ఎపిసోడ్ ఎప్పుడొస్తుందా?" అంటూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332